ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
శుక్రవారం 02, మే 2025 16 పేజీలు



## ఖమ్మం జిల్లా క్రీడా రంగానికి నూతన శోభ

ఖమ్మం పటేల్ స్టేడియంలో సింథటిక్ ట్రాక్

నేడు భూమి పూజ చేయనున్న మంత్రి తుమ్మల

అంతర్జాతీయ ప్రమాణాలతో ట్రాక్ నిర్మాణం

9వ పేజీలో...

# కర్రిగుట్టల్లో.. హైటెన్షన్





### రోజురోజుకి ఉత్కంఠత రేపుతున్న సెర్చ్ ఆపరేషన్

- రంగంలోని అదనపు బలగాలు
- గుట్టలపైకి చేరుకున్న జవాన్లు
- సత్ఫలితాలు ఇవ్వని కూంబింగ్
- పోలీస్ ఉన్నతాధికారులతో భారత ఇంటిలిజెన్సీ చీఫ్ తపన్ డేకా బేటీ...
- నిఘాను మరింత కట్టుదిట్టం చెయ్యాలి..
- ఉన్నత స్థాయి సమీక్షలో దిశానిర్ధేశం..

2లో..

చర్ల , మే 01, ( ప్రభాతవార్త ) : ఆపరేషన్ కగార్ లో భాగంగా టార్గెట్ కర్రెగుట్టలు చేపట్టి నేటికి 10 రోజులు కావస్తున్నా మావోయిస్టుల జాడ కనిపెట్టడంలో భద్రతా బలగాలకు పెను సవాల్ గా మారింది.సుమారు 2,500 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉన్న కర్రిగుట్టల ( బ్లాక్ హిల్స్ ) ను చుట్టముట్టడానికి 10 వేలకు పైగా బలగాలను వినియోగిస్తుంది.కేంద్ర ప్రభుత్వం స్వదేశంలో జరుగుతున్న అదిపెద్ద ఆపరేషన్ కావడంతో దేశ వ్యాప్తంగా సంచలనం రోజురోజుకు ఉత్కంఠ రేపుతుంది.



### రంగంలోకి అదనపు బలగాలు

సుమారు పదివేల మంది పోలీసులు కర్రిగుట్టలను చుట్టుముట్టి మావోయిస్టుల వేట మొదపెట్టిన అనుకున్న ఫలితాలు రాకపోవడంతో రంగంలోకి అదనపు బలగాలు దింపింది కేంద్రం హెలీకాప్టర్ల ద్వారా మావోయిస్టు స్థావరాలను లక్షంగా చేసుకొని బిజిఎల్ రాకెట్ లాంఛర్లను వినియోగిస్తూ డ్రోన్ల సహాయంతో నిఘా పెట్టినా మావోల జాడ కలిపెట్టిన ధాఖలాలు పెద్దగా లేవు.దట్టమైన గుట్టలు గుహలతో నిండిన భూబాగం




2లో..

# యాడ్ ఏజెన్సీల.. మాయాజాలం

- ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి
- విద్యాసంస్థల మాటున నకిలి బిల్లులు
- కంప్యూటర్ బిల్లులకు సృష్టి బ్లాక్‌మనీ దందా
- విద్యాసంస్థలను బురిడి కొట్టిస్తున్న యాడ్ ఏజెన్సీలు
- జనంకు చేరవేస్తున్న తప్పడు ప్రకటనలు

ఖమ్మం ప్రభాతవార్త : జనాన్ని బురిడి కొట్టించాలంటే ఏదో మాయ జనం చెంతకు చేరవేయాలి. వేలల్లో కాదు, లక్షల్లో కాదు, ఏకంగా సంవత్సరానికి కోట్లాది రూపాయల ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టే మాయజాలం ఇప్పుడు ఖమ్మం కేంద్రంగా కొన్ని యాడ్ ఏజెన్సీలు కరోనా కంటే తీవ్రంగా పాకిపోతున్నాయి. పదవ తరగతి ఫలితాలు, ఇంటర్మీడియట్, జెఈఈ మెయిన్స్, అడ్వాన్స్‌డ్, ఎంసెట్, సిబిఎస్ఈ, తదితర ఫలితాలు విడుదలైనప్పుడు కొన్ని విద్యా సంస్థలతో గుట్టుచప్పడుగా మిలాఖత్ అయి ఖమ్మం కేంద్రంగా కేవలం కొన్ని యాడ్ ఏజెన్సీలు మాత్రమే వారి గుట్టును భద్రపరుస్తూ జనం నెత్తిన అద్భుత ఫలితాలు అంటూ పేజిల కొద్ది పత్రిక ప్రకటనలు విడుదల చేస్తున్నారు. ర్యాంకుల మాటున కొన్ని విద్యాసంస్థలు యాడ్ ఏజెన్సీలను సంప్రదించినప్పడు వారికి అనుకూలమైన కేవలం కొన్ని పత్రికలకు మాత్రమే ప్రకటనలు జారీ చేస్తూ జనాలకు అద్భుతం జరుగుతుందన్న భ్రమ కల్పిస్తున్నారు.

## నీట్ అభ్యర్థులు సకాలంలో పరీక్షా కేంద్రానికి చేరుకోవాలి : కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

9లో...




# కర్రిగుట్టల్లో.... హైటెన్షన్

**(మొదటి పేజీ తరువాయి..)**

( కర్రిగుట్ట)లు కావడం 44 డిగ్రీల ఉష్ణోగ్రతలో సెర్చ్ ఆపరేషన్ జవాన్లకు అంత సులభం అయినా పనిగా కలిపించడంలేదు.మండు వేసవిలో భద్రతా బలగాల కష్టం వర్ణణాతీతం చాలా మంది డీ హైడ్రేషన్ కారణంగా అనారోగ్యానికి గురైయ్యారు.మరి కొందరూ జవాన్లకు ఆరోగ్య సమస్యలు వచ్చినట్లు సమాచారం.ఈ క్రమంలో షిఫ్ట్ ల పద్ధతిలో మరిన్ని బలగాలను రంగంలోకి దింపింది కేంద్ర చత్తీస్‌గఢ్ ప్రభుత్వాలు..

**గుట్టలపైకి చేరుకున్న బలగాలు..**

నిటారుగా ఎనిమిది వందల అడుగుల అనేక గుట్టలను చేరుకోవడం బలగాలకు పెద్ద పరీక్ష అని చెప్పవచ్చును ఆపరేషన్ చేపట్టిన పదిరోజులకు భద్రతా బలగాలు క్రమ క్రమంలో గుట్టలపైకి చేరుకొని మావోయిస్టుల కోసం సెర్చ్ ఆపరేషన్ చేపడుతుంది.ఈ క్రమంలో జవాన్లు కొంతమేర విజయం సాధించినట్లు భారత జాతీయ జెండా గుట్టలపై ఎగుర వేసి గమ్యానికి చేరుకున్నట్లు తమ విజయదరహాన్ని ప్రదర్శించి వీడియో విడుదల చేసారు.అయితే కర్రిగుట్ట ఒకటే కాదు అలాంటి గుట్టలు అక్కడ చాలా ఉన్నాయని స్థానికులు అంటున్నారు.గత రెండురోజులుగా గుట్టలపైకి చేరుకున్న బలగాలకు అవసరమైన ఆహారపదార్థాలు ఇతర వస్తువులను హెలికాప్టర్ల ద్వారా చేరవేస్తున్నారు.



నిరంతరం కూబింగ్ ను ముమ్మరం చేసారు. కూబింగ్ ఆపరేషన్ చేపట్టిన పదిరోజుల వ్యవధిలో ఐగురురు మావోయిస్టులు మృతిచెందారు.భారీ మొత్తంలో భద్రతా బలగాలను వినియోగిస్తూ హెలికాప్టర్లు డ్రోన్ల ద్వారా నిరంతరం నిఘా ఏర్పాటు చేసిన ఆశించిన ఫలితం లేకపోవడంతో ఆపరేషన్ కర్రిగుట్టలపై కేంద్ర ఇంటిలిజెన్సీ చీఫ్ తపన్ దేకా అత్యున్నత స్థాయి సమావేశంలో చత్తీస్‌గఢ్ రాజధాని రాయ్ పూర్ లో నిర్వహించారు.

**కేంద్ర ఇంటిలిజెన్సీ చీఫ్ ఉన్నతస్థాయి సమీక్ష..**

ఆపరేషన్ కగార్ పై కేంద్ర ఇంటిలిజెన్సీ చీఫ్ తపన్ దేకా చత్తీస్‌గఢ్ రాజధాని రాయ్ పూర్ లో పోలీసు ఉన్నతాధికారులతోపాటు సెంట్రల్ ఆర్మ్ పోలీస్ ఫోర్స్ (దితిళిని)అధికారులతో అత్యున్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించినట్లు విశ్వసనీయ సమాచారం.సుమారు రెండున్నర గంటలపాటు నిర్వహించిన సమావేశం తర్వాత ఆయన ఢిల్లీ వెళ్లిన తర్వాత సమావేశం గురించి వెలుగులోకి వచ్చింది.కర్రిగుట్టల్లో మావోయిస్టు కోసం కొనసాగుతున్న సెర్చ్ ఆపరేషన్ తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఇప్పటి వరకు జరిగిన విషయాలపై క్షుణ్ణంగా అడిగితెలుసున్నారు.ఇక ముందు జరగబోయే ఆపరేషన్ అధికారులకు సూచనలు ఇచ్చినట్లు తెలిసింది.ఈ సమావేశంలో చత్తీస్‌గఢ్ డిజిపి అరుణ్ దేవ్ గౌతమ్ ఏడిజి వివేకానంద్ సిఆర్పిఎఫ్ డిజి జ్ఞానేంద్ర ప్రతాప్ ఎస్.ఐ.బి ఇతర పారామిలిటరీకి చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**కర్రిగుట్టల్లో మావోలు ఉన్నట్లా..? లేనట్లా..?**

గత పదిరోజులుగా కర్రిగుట్టల్లో జరుగుతున్న ఆపరేషన్ కగార్ భిన్న స్వరాలు వినిపిస్తున్నాయి. మావోయిస్టు అగ్రనేతలే లక్షంగా చేసుకొని ఎద్ద ఎత్తున చేపట్టి కూబింగ్ లో నేటికి మావోయిస్టుల జాడ కనిపించక పోవడంతో అసలు అక్కడ మావోలు ఉన్నారా..? ఉంటే వారి జాడ కనుగోవడంలో జాప్యం జరుగుతుందా..లేదంటే నిఘా వర్గాలను భద్రతా బలగాలను తప్పుదోవ పట్టించి రహస్య ప్రాంతాలకు తరలివెళ్లారా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

# యాడ్ ఏజెన్సీల మాయజాలం

**– ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి –**

రిజల్ట్ వచ్చిన సందర్భంలో కొన్ని విద్యాసంస్థలు పేజిలకు పేజీలు ప్రకటనలు విడుదల చేస్తూ మా విద్యాసంస్థ రాష్ట్రంలోను ఏకంగా దేశంలోనే ప్రథమ స్థానంలో ర్యాంకులు వచ్చాయంటూ ప్రచారం చేసుకుంటున్నారు. ఒక విద్యా సంస్థలో ఒక విద్యార్థికి ప్రథమ ర్యాంకు వస్తే ఆ విద్యాసంవత్సరం చదివే వేలాది మంది విద్యార్థుల్లో సగం మంది ఫెయిల్ అయ్యారు. ఇది ఇలా ఉండగా స్టేట్ పేజిలో ఫుల్ పేజ యాడ్ ముద్రిస్తూ ప్రజలకు మాత్రం రాష్ట్ర వ్యాప్తంగా యాడ్ ముద్రించినట్లు జనాలకు బురిడి కొట్టిస్తున్నారు. అది కేవలం జిల్లాలోని కనిపిస్తుంది. ఇక ఆ విద్యాసంస్థలకు సంబంధించిన వార్తలు కేవలం జోన్ పేజిలోనే కనిపిస్తాయి. ఇటు కొత్త కలెక్టరేట్ ఆఫీసు దాటిన అటు కాల్వోడ్డు మున్నేరు బ్రిడ్జి దాటిన ఆ వార్త కనిపించదు.కాని ఆ పత్రికలకు ఇచ్చే యాడ్స్ రూపంలో ఒక రోజుకు ఒక పేజిలో ప్రచురించిన ప్రకటనలకు రూ.25లక్షలు దారపోస్తున్నారు. ఇలా 4,5 పత్రికలకు మాత్రమే ప్రకటనలు ఇస్తున్నారు. యాడ్ ఏజెన్సీలకు 20శాతం డిస్కౌంట్ రూపంలో డబ్బులు పోగేసుకుంటు న్నారు. 4,5 పేపర్లకు కలిపి దాదాపు ఒక రోజు 20శాతం డిస్కౌంట్ పేర్లతో రూ.25లక్షలు ఒక యాడ్ ఏజెన్సీనే డబ్బులు పోగుసుకుంటుందంటే పరిస్థితి ఏ స్థాయిలో ఉందో అర్ధం చేసుకోవచ్చు. ఇవి అన్ని కూడా బ్లాక్ మని దందా రూపంలో కొనసాగుతున్న వ్యవహారంగా తెలుస్తోంది. జిఎస్‌టి రూపేణా ఇన్‌కంటాక్స్ రూపేనా ప్రభుత్వానికి సొమ్ము జమ కావాల్సి ఉంటుంది. కానీ నామ్‌కే వాస్తుగా బ్యాంకు చెక్కుల ద్వారా చెలామణి చేస్తున్నట్లు పైకి చూపిస్తున్న కూడా అంతర్గత రహస్యంగా ఇటు యాడ్ పబ్లిక్ చేసే యాడ్ ఏజెన్సీ పేరు గాని లేకుండా వ్యవస్థలను మాయ చేస్తున్నారు. వాస్తవంగా ఒక యాడ్ ఏజెన్సీ ప్రకటన చేస్తే ఏజెన్సీల పేరు తప్పని సరిగా ఆ ప్రకటనలో ఫోన్ నెంబర్‌తో సహా ప్రకటన చేయాలి. పేపర్‌లో ప్రకటన జారీ చేసేటప్పుడు యాడ్ ఏజెన్సీ ఫోన్ నెంబర్ లేకుండా ఏడాదికి ఏకంగా రూ.8కోట్ల లావాదేవిలు బ్లాక్ మనీ రూపంలో డబ్బులు చేతులు మారుతుంటే జిఎస్‌టి అధికారులు కానీ, ఐటి అధికారులు కానీ నిమ్మకునెరెత్తినట్లు వ్యవహారించడం గమనార్హం.

**–గతంలో వెలుగు చూసిన అనేక ఉదంతాలు –**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసే భూబదాలాయింపు ప్రకటనలు పెద్ద ఎత్తున స్టేట్ పేజిలో ప్రమరించారు. వీటిల్లో అనేక ప్రకటనలు ప్రమరించినట్లు తప్పుడు బిల్లులు చేసి ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టారు. జిల్లా పౌర సంబంధాల శాఖ ద్వారా ఒక యాడ్ ఏజెన్సీకి ప్రకటనలు ఇచ్చినట్లు బిల్లులు పెట్టారు. వీటిని పరిశీలించిన ప్రభుత్వం విస్తుపోయి ఉన్నతస్థాయి అధికారులు విచారణ చేపట్టారు. గతంలో పనిచేసిన డిపిఆర్వో మరికొందరు యాడ్ ఏజెన్సీలతో కలిసి ప్రభుత్వ సొమ్మును కాజేసేందుకు ప్రయత్నం చేసినట్లు అందులో వాస్తవాలు వెల్లడి కావడంతో ఆనాడు పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది. ప్రభుత్వాలు మారిన అనంతరం ఆ విచారణ చివరి వరకు కొనసాగలేదు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు భూబదాలాయింపు ప్రకటనలపై పూర్తి స్థాయి విచారణ చేస్తే అనేక అంశాలు వెలుగులోకి రానున్నాయి.

**– విద్యా సంస్థల మాటున నకిలీ బిల్లులు –**

ఖమ్మంలో కొన్ని కార్పొరేట్ స్థాయి విద్యా సంస్థలుగా ప్రచారాలు చేసుకుంటున్న ఆయా సంస్థలకు ఓ యాడ్ ఏజెన్సీ మధ్యవర్తిత్వంతో అర్ధరాత్రి రెండు గంటలు అయిన కూడా వారి బేరసారాలు మాత్రం తగ్గడం లేదు. కొలతలు పేరుతో ఫ్రంట్ పేజి బ్యాక్ పేజి అంటూ అనేక కలర్ పేజిలకు కటింగ్‌లు వేస్తూ జనానికి బురిడి కొట్టిస్తున్నారు. ఉదాహరణకు జెఈఈ మెయిన్స్ ఫలితాలు వచ్చాయంటే చాలు ఒక రిజల్ట్‌కు ఆ యాడ్ ఏజెన్సీ ఏకంగా రూ.10లక్షలు జేబులో వేసుకుంటున్నారంటే దాని వెనుక ఉన్న వ్యవహారం ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. పేపర్‌లో ఇచ్చే ప్రకటన యాడ్ ఏజెన్సీల పేరున కానీ వారి సెల్‌ఫోన్ నెంబర్ కానీ కనిపించదు. ఇవి లేకుండా ఒక యాడ్ ఏజెన్సీ ఖమ్మంలోని గుట్టుచప్పుడుగా కొన్ని కంప్యూటర్లను ఏర్పాటు చేసుకొని హైదారాబాద్‌లో డిజైన్ చేస్తున్నట్లు విద్యాసంస్థలను సైతం భ్రమలకు గురిచేస్తున్నారు. వాస్తవంగా కొన్ని యాడ్స్ మాత్రం హైద్రాబాద్‌లో తయారుచేస్తూ ఉండవచ్చు. కానీ పది విద్యాసంస్థలకు సంబంధించి రిజల్ట్‌ల ప్రకటనలు వారికి వచ్చే ర్యాంకుల వివరాలు గుట్టుచప్పుడుగా ఖమ్మంలో తయారుచేస్తూ వాటికి ఇవ్వాల్సిన బిల్లులు బ్యాంక్ ట్రాన్స్‌క్షన్ ద్వారా బ్యాంకు లావాదేవిల ద్వారా ఒక సెంటిమీటర్‌కు ఎంత డబ్బులు అయితే చెల్లించాలో సర్కులేషన్ ఆధారంగా డబ్బులు బదలాయింపులు జరగాల్సి ఉంటుంది. పత్రిక యజమానులకు చెల్లించే సొమ్ము ఒక రేటు విద్యా సంస్థల నుంచి భారీగా చెల్లించేది మరో రేటు. పేపర్‌లో ప్రచురణ అయిన అంశాలకు వారిచ్చే చేతిరాత బిల్లులకు పొంతనే ఉండదు ఈ యాడ్ ఏజెన్సీలు కొన్ని పత్రికల్లో అడ్వర్టేజ్‌మెంట్ విభాగంలో పనిచేస్తున్న కొంతమంది కుమ్మక్కై పత్రికల యజమానులకు తెలియకుండా పెద్ద ఎత్తున సొమ్ము చేసుకుంటున్నారనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఆయా పత్రికల అడ్వర్టేజ్‌మెంట్ విభాగానికి చెందిన కొందరు వ్యక్తులు విద్యాసంస్థల నుంచి ప్రకటనలు తీసుకోకుండా యాడ్ ఏజెన్సీల ద్వారా ప్రకటనలు తీసుకోవడం వలు అనుమానాలకు తావిస్తున్నాయి.పెద్ద ఎత్తున ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ జిఎస్‌టి రూపంలో ఇన్‌కంటాక్స్ రూపంలో ఇటు విద్యాసంస్థలు అటు యాడ్ ఏజెన్సీలు ప్రభుత్వానికి సొమ్ము చెల్లించకుండా ఎగనామం పెడుతున్నారు. పత్రికల్లో వచ్చే ప్రకటనల అంశంపై అదే విధంగా ఆయా విద్యా సంస్థల్లో విద్యనభ్యసించే విద్యార్థులనుంచి ఎంత సొమ్ము వసూలు చేస్తున్నారు. ఎంత ఫీజులు పెంచుతున్నారు బ్యాంక్ లావాదేవిలు ఏ విధంగా జరుగుతున్నాయి విద్యా సంస్థల్లో పనిచేసే సిబ్బందికి కనీసం వేతనాలు పెంచకుండా ఉపాధ్యాయులకు సిబ్బందికి సక్రమంగా జీతాలు చెల్లించకుండా కోట్లాది రూపాయల సొమ్ముతో భవనాలకు భవనాలు నిర్మిస్తూ వడ్డీ వ్యాపారం సాగిస్తున్నారు. కొన్ని విద్యా సంస్థలు వీధికి ఒక అపార్ట్‌మెంట్‌ను అద్దెకు తీసుకొని కనీసం బోర్డులు లేకుండా విద్యార్థులను ఇరుకు గదుల్లో బంధించి కోట్ల రూపాయలు దండుకుంటున్నారు. జిల్లా ప్రజలు, ఉన్నతాధికారులు ఇటువంటి వ్యవహార శైలిని నిశితంగా పరిశీలించాల్సిన అవసరం ఏర్పడింది. ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టే వ్యవస్థలపై సంస్థలపై విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాల్సిన ఎంతైనా ఉందని ప్రజలు విద్యార్థి తల్లిదండ్రులు వేడుకుంటున్నారు.

# లోప పోషణ పిల్లలను గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలి

**-జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**

*మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త:*



ప్రతినెల అంగన్వాడి సెంటర్‌లో తీవ్ర లోప పోషణ, అతి తీవ్ర లోప పోషణ ఉన్న పిల్లలను గుర్తించి మెడికల్ అసిస్మెంట్ జరిగేలా చూడాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ బాల్య సంరక్షణ, విద్య, ఆక్టివిటీస్, ట్రాకింగ్ ఆఫ్ లెర్నింగ్ లెవల్స్, 3–6సంవత్సరాల లోపు పిల్లలకు అభిజ్ఞాత్మక అభివృద్ధి జరిగేలా చూడాలన్నారు. తీవ్ర లోప పోషణ, అతి తీవ్ర లోప పోషణ పిల్లల గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నివారణ చర్యలపై సంబందిత అధికారులకు సూచనలు చేశారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారిణి ధనమ్మ, సిడిపివోలు శిరీష, నిలోఫర్ డిసోజా, కమలాదేవి, ఎల్లమ్మ, లక్ష్మి, కోఆర్డినేటర్ గోపీకృష్ణ, శ్రావణి, మహేశ్వరి, వీరన్న, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# నీట్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

**-జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**

*మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త:*



ఈ నెల 4న జరుగనున్న జాతీయ అర్హత ప్రవేశ పరీక్ష నీట్–2025 పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. గురువారం జిల్లాకేంద్రంలోని పరీక్ష కేంద్రం తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలను గురువారం జిల్లా అధనపు కలెక్టర్ వీరబ్రహ్మచారితో కలసి సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నీట్ పరీక్ష ఆదివారం మద్యాహ్నం 2గంటల నుండి 5గంటల వరకు పరీక్ష జరుగనుందన్నారు. జిల్లా నుండి 513మంది పరీక్షకు హాజరవనున్నారని 3అబ్జర్వర్లతో పాటు 46మంది ఇన్విజిలేటర్లు అందుబాటులో ఉంటారన్నారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా పరీక్ష గదుల్లో బెంచిలు, కుర్చీలు, లైటింగ్, ఫ్యాన్లు సమకూర్చాలన్నారు. సిసికెమెరాల పనితీరు చూసుకోవాలని, గదులను శుభ్రంగా ఉంచుకోవాలని, విద్యుత్ సరఫరా ఉండేలా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144సెక్షన్ అమల్లో ఉంటుందని అభ్యర్తులు కేంద్రాలకు సకాలంలో చేరుకునేలా బస్సు సౌకర్యం కల్పించాలని, ఆరోగ్యశాఖ సిబ్బంది సరిపడ ఔషధాలు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ప్రతి అభ్యర్ధిని క్షుణ్ణంగా తనిఖీ చేశాక పరీక్ష కేంద్రం లోకి అనుమతించాలని సూచించారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట డిఎస్పి తిరుపతిరావు, ఆర్డివో కృష్ణవేణి, డిఈవో రవీందర్‌రెడ్డి, కాలేజి ప్రిన్సిపల్ జాక్సిరన్, తహశీల్దారు భగవాన్‌రెడ్డి, కేజిబివి ప్రిన్సిపల్ ముకేష్, మెడికల్, ఫైర్, ఎన్‌పిడిసిఎల్ అధికారులు ఉన్నారు.

# విద్యార్థిని అభినందించిన జిల్లా ఎస్పి

*మహబూబాబాద్ టౌన్,మే1,ప్రభాతవార్త:*



జిల్లా పోలీస్ కార్యాలయంలో డిసిఆర్‌బి విభాగంలో విధులు నిర్వహి స్తున్న కానిస్టేబుల్ ఎస్.నరేష్ కుమార్తె అక్షర ఇటీవల విడుదలైన పది ఫలితా ల్లో 581మార్కులు సాధించి జిల్లాలోనే 5వ స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి గురువారం ఆమెను సన్మానించి జ్ఞాపికను అందజేశారు. అనంతరం ఎస్పి మాట్లాడుతూ పోలీస్ కుటుంబాల పిల్లలు విద్య, క్రీడలు, ఇతర రంగాల్లో రాణిస్తూ పోలీస్ విభాగానికి గౌరవం తీసుకొస్తున్నారన్నారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని విద్యార్థినిని అభినందించి ఆశీర్వదించారు. జిల్లా పోలీసుశాఖ తరుపున శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిఆర్‌బి సిబ్బంది ఉన్నారు.

# ఉత్తమ సేవా పురస్కారం అందుకున్న ఇ బయ్యారం సిఐ

పినపాక ప్రభాతవార్త, మే 01:




జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ చేతుల మీదుగా ఇ బయ్యారం సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు ఉత్తమ సేవ అవార్డును గురువారం అందుకున్నారు. ఏజెన్సీ ప్రాంతంలో ఉత్తమ సేవలను అందించినందుకు గాను ఆయనకి నగదు రివార్డ్ అందజేశారు. జిల్లా ఎస్పీ చేతుల మీద సేవా పురస్కారం అందుకున్నాందుకు ఆనందంగా ఉందని ఆయన తెలిపారు. తన సేవలు గుర్తించి అవార్డు అందించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.

# టియుసిఐ ఆధ్వర్యంలో మే డే వేడుకలు

కల్లూరు, మే 01,ప్రభాతవార్త:




139 వ మే డే సందర్భంగా కల్లూరులో టియుసిఐ ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహించారు. సందర్భంగా టియుసిఐ కల్లూరు ఏరియా కమిటీ అధ్యక్షులు బాజీని సత్యం మెయిన్ సెంటర్లో, రిక్షా కార్మికులు అడ్డ వద్ద యూనియన్ అధ్యక్షులు కొమ్ముగిరి శ్రీను, కల్లూరు సివిల్ సప్లై గోడౌన్ దగ్గర టియుసిఐ కల్లూరు బ్రాంచ్ సెక్రటరీ నల్లగట్ల సీతారాములు, పుల్లయ్య బంజర లో హమాలీ సంఘం నాయకులు మైలారం లక్ష్మయ్య జెండాలు ఎగరవేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో టియుసిఐ ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఏ వెంకన్నమాట్లాడుతూ భారతదేశంలో పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు కోడ్ లుగా విభజించి కార్పొరే టు కంపెనీలకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారన్నారు. కార్మికుల శ్రమను కార్పొరేట్ శక్తులకు దోచి పెడుతున్నారన్నారు. ఈ మే డే పిలుపులో భాగంగా కార్మిక సంఘాలు ఐక్యమై నరేంద్ర మోడీ తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని ,సుప్రీంకోర్టు తీర్పు మేరకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, పని గంటల పెంపుదలకు వ్యతిరేకంగా కార్మికులు పోరాడాలని, కాంట్రాక్ట్ కార్మికులకు పెన్షన్ 9000 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కల్లూరు గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు కృష్ణయ్య, వజీర్ మియా, రావూరి రాధా, జెర్రిపోతులు మరియమ్మ, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ నాయకులు జె మాల్యాద్రి ,జె పరిమళ, కల్లూరు టౌన్ కార్యదర్శి ఎన్ మంగన్న, హమాలి సంఘం నాయకులు అంజన్ రావు, పిచ్చయ్య, నాగేశ్వరరావు, వెంకట్రావు, పున్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి ప్రేమికుడు విశ్వామిత్ర చౌహాన్

చుంచుపల్లి, మే 1 - ప్రభాతవార్త:



మండల పరిధిలోని హౌసింగ్ బోర్డ్ కాలనీకి చెందిన ప్రకృతి ప్రేమికుడు మూడ్ విశ్వామిత్ర చౌహాన్ ఆధ్వర్యంలో 139వ మే డే సందర్భంగా మొక్కను నాటి కార్మికులందరికీ మే డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చిన్నారి మూడు విశ్వామిత్ర చౌహాన్ మాట్లాడుతూ... పర్యావరణ పరిరక్షణ కొరకు తన వంతు బాధ్యతగా కృషి చేస్తూ వాక్ ఫర్ ట్రీస్ కాన్సెప్ట్ తో ప్రతిరోజు మొక్కలు నాటుతున్నానని , ప్రతి ఒక్కరూ కూడా మొక్కలు నాటుతూ భావితరాలకు ఆరోగ్యవంతమైన సమాజాన్ని అందించేలా మొక్కలు నాటి కృషి చేయాలని అన్నారు . అనంతరం కార్మికులకు స్వీట్స్ పంపిణీ చేశారు.

# విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు అందజేత

చుంచుపల్లి, మే 1 - ప్రభాతవార్త:



రుద్రంపూర్ జడ్పీ హైస్కూల్లో 2025 సంవత్సరం గాను పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులు సాధించిన ఫలితాల్లో ప్రథమ శ్రేణులుగా నిలిచినటువంటి సుహానా సుంచుపల్లి మండలంలో టాపర్గా నిలిచినందున ఎంకరేజ్మెంట్ ప్రోత్సాహక బహుమతులు ఉచిత లక్ష్మణ్, లావణ్య దంపతుల కుమారుడైన రితీష్ జ్ఞాపకార్థంగా నగదు రూపంలో అందజేశారు. ప్రభుత్వ పాఠశాలలో ఉచిత విద్య ఉచిత భోజనము, ఉచిత దుస్తులు, ఉచిత పాఠ్యపుస్తకాలు స్కాలర్షిప్లు చక్కటి ఆట స్థలము అన్ని రకాల సౌకర్యాలు కలిగినటువంటి ఈ యొక్క పాఠశాలలో తెలుగు మీడియం ఇంగ్లీష్ మీడియం తో సహా మంచి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఉన్నందున పిల్లలు ఎక్కువ సంఖ్యలో ఇందులో చేరి ఉన్నత చదువులు చదవాల్సిందిగా తల్లిదండ్రుల పేరు పాఠశాల పేరు ఊరు పేరు నిలబెట్టారు. ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నటువంటి ప్రధానోపాధ్యాయులు బాలాజీ ఎంఈఓ, పిడి కవిత, కే వెంకటేశ్వర్లు బయాలజీ టీచర్ ఎస్ ధీరజ్ పాల్గొన్నారు. 96 శాతం ఉత్తీర్ణత సాధించారు. సుహానా 541, లక్ష్య 537, దీక్షిత 506, హరిణి 505, రేణుక 502 సాధించిన వారికి గిఫ్ట్ మనీ అందజేశారు. సింగరేణి రిటైర్డ్ కార్మికుడు సారయ్య, గూడెల్లి యాకయ్య, బడే రమేష్, సొప్పరి క్రాంతి విద్యార్థుల విద్యార్థులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

# విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

మధిర మే 1 ప్రభాతవార్త :


మృతుడు ఫైల్ ఫోటో

విద్యుత్ షాక్ గురై ఒక వ్యక్తి మృతి చెందిన సంఘట న మండల పరిధిలోని రొంపిమళ్ళ గ్రామంలో గురువారం జరిగింది. గ్రామానికి చెందిన శీలం మల్లికార్జున్ రెడ్డి( 33) తన ఇంట్లో కూలర్ కు సంబంధించిన ప్లగ్ ను పెడుతున్న క్రమంలో విద్యుత్ షాక్ కు గురై చనిపోయినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అవివాహితుడైన మృతుడు తల్లితో కలిసి మృతుడు నివాసం ఉంటున్నాడు. తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు మధిర రూరల్ ఎస్ఐ లక్ష్మీ భార్గవి తమ సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకొని ఘటనకు సంబంధించి వివరాలు తెలుసుకొని కేసు నమోదుచేశారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మధిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



# చికిత్స పొందుతూ ఆటో డ్రైవర్ మృతి

క్రైమ్ ఖమ్మం మే 1 ప్రభాతవార్త :

మద్యానికి బానిసై ఎలుకల పేస్టు తాగి చికిత్స పొందుతూ గురువారం మృతి చెందిన సంఘటన ఇది, ఖానాపురం హావేలీ పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట గ్రామం పాల్వంచ మండలం కు చెందిన ఫణి కుమార్ (40) అనే వ్యక్తి ఏడాది క్రితం ఖమ్మం నగరంలోని పాండురంగాపురంలో కిరాయికుంటూ ఆటో నడుపుకుంటున్నాడు, గత కొంతకాలం నుండి విపరీతంగా మద్యం తాగుతూ ఆటో నడవక, ఇంట్లో కుటుంబ పోషణ జరగడం లేదు, దీంతో మనస్థాపన చెంది ఏప్రిల్ 25వ తేదీన ఎస్ ఎఫ్ సి స్కూల్ దగ్గర ఖాళీ స్థలంలో విషపూరితమందు తాగి ఆసుపత్రి పాలయ్యాడు, మృతుడి తండ్రి కోటేశ్వరరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ప్రభుత్వ ప్రభుత్వ ఆసుపత్రిలో మృత దేహాన్ని పరిశీలించిన పోలీసులు శవ పంచనామానిర్వహించారు , ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# విద్యార్థులకు అభినందనలు

మణుగూరు, ప్రభాతవార్త, మే 01 :

పదవ తరగతిలో మండలస్థాయి ప్రథమ, ద్వితీయ ర్యాంకులు సాధించిన శ్రీ సత్యభాస్కర హైస్కూలు(మాంటిస్సోరి) విద్యార్థులు బండ్ల సత్యఅనిషినీ (585), అంచుమల్ల సిరి(583)లను పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు గురువారం ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. అదేవిధంగా శ్రీవిజ్ఞాన్ స్కూలుకు చెందిన మేడా భానుప్రసాద్ 580మార్కులు సాధించి మండలస్థాయిలో తృతీయ ర్యాంకు పొందినందున ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, మాంటిస్సోరి, శ్రీవిజ్ఞాన్ హైస్కూల్స్ ఉపాధ్యాయులు, కాంగ్రెస్‌పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఈదురు గాలులతో భారీ వర్షం

## - నెలకొరిగిన విద్యుత్ స్తంభాలు, చెట్లు

కారేపల్లి మే 1 ప్రభాతవార్త :

సింగరేణి మండలంలో బుధవారం రాత్రి ఈదురు గాలులు భారీ వర్షం భీభత్సన్ని సృష్టించాయి. పలు గ్రామాల్లో ప్రధాన రహదారులపై ఈదురు గాలులతో పెద్ద చెట్లు, విద్యుత్ స్తంభాలు నెలకొరిగాయి మండల వ్యాప్తంగా సుమారు 150 కి పైగా విద్యుత్ స్తంభాలు పడిపోయాయి. ఇల్లందు ఖమ్మం రహదారి మార్గంలో కొమ్ముగూడెం గాంధీ నగర్ వద్ద చెట్లు విరిగిపోయి వాహనాల రాకపోకలకు తీవ్ర ఆటంకాలు ఏర్పడ్డాయి. ఆర్ అండ్ బి సిబ్బంది చొరవతో గురువారం





మధ్యాహ్నం వరకు రహదారి మార్గాన్ని శుభ్రం చేశారు. దీంతో విద్యుత్, ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కల్గింది. గిద్దవారిగూడెంలో పెద్ద చెట్లు విరిగాయి. రెండు విద్యుత్ స్తంభాలు నెలకొరిగాయి. కారేపల్లి క్రాస్ రోడ్‌లో భూక్యా శంకర్ కు చెందిన ఐదెకరాల బొప్పాయితోట ఈదురు గాలులలు నెలకొరిగింది. చేతికి వస్తున్న దశలో తోట ధ్వంసం కావటంతో రైతు దిక్కుతోచని స్థితిలో ఉన్నాడు. తనకు రూ.10 లక్షల నష్టం వాటిల్లిందని రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. కారేపల్లి కారేపల్లి క్రాస్ ప్రధాన రహదారివెంట చెట్లు విరిగి విద్యుత్ తీగలపై పడటంతో విద్యుత్ తీవ్రంగా శ్రమించి వాటిని తొలగించి విద్యుత్ సరఫరాను పునరుద్ధించారు. విశ్వనాథపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తహసీల్దార్ సంపత్‌కుమార్ సందర్శించారు. కొనుగోలు కేంద్రంలో పూర్తి రక్షణ చర్యలు చేపట్టటంతో ఎలాంటి నష్టం వాటిల్లలేదు.

## దుమ్ముగూడెంలో వాడవాడలా మేడే వేడుకలు

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



దుమ్ముగూడెం మండలంలో వాడవాడలా మేడే వేడుకలను కర్షక కార్మికులు గురువారం ఘనంగా నిర్వహించారు. వివిధ పార్టీల ఆధ్వర్యంలో కార్మికుల జెండాలను ఆవిష్కరించి మేడేను జరుపుకున్నారు. సీపీయం పార్టీ, సీపీఐ పార్టీ, సీపీఐ(ఎం.ఎల్) ప్రజాపంద, కాంగ్రెస్ అనుబంధ సంఘాలు ఆధ్వర్యంలో మేడే యూనివర్సిటీ వేడుకలను నిర్వహించారు. వివిధ గ్రామాల్లోని కూడలి వద్ద జెండాలను ఆవిష్కరించారు. సీపీఐ,సీపీయం పార్టీల ఆధ్వర్యంలో బైక్‌ర్యాలీని నిర్వహించారు.



ప్రభుత్వాలు, కార్మికుల హక్కులను కాలరాస్తున్నాయని, కార్మికులకు చట్టాలు రూపొందించిన ప్రకారం స్థలాలు అందడం లేదని ప్రభుత్వాలు కార్మికులకు న్యాయం చేసే దిశగా అడుగులు వేయాలని పలువురు కమ్యూనిస్టు నేతలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమాలలో సీపీయం, సీపీఐ, ప్రజాపంద ఐఎన్‌టీయూసీ, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కొమురం బొజ్జి మృతిదేహానికి నివాళులు



**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని సీతానగరం గ్రామానికి చెందిన కొమురం బొజ్జి(80) అనే సీనియర్ కమ్యూనిస్టు ఉద్యమ నాయకుడు గురువారం అనారోగ్యంతో మృతిచెందాడు. మృతదేహాన్ని భద్రాచలం శాసనసభ్యుడు డా.తెల్లం వెంకట్రావు, సీతానగరం గ్రామాన్ని సందర్శించి మృతదేహానికి నివాళులు అర్పించారు. అలాగే సీపీయం పార్టీకు చెందిన నాయకులు కారం పుల్లయ్య, మర్మం చంద్రయ్య, తదితరులు మృతదేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబానికి సంతాపాన్ని తెలిపారు. మొదటితరం కమ్యూనిస్టు నాయకులతో కలిసి బొజ్జి అనేక ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేశాడని, పలువురు నేతలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు మృతుని సోదరుడు కొమురం దామోదర్‌రావు, కొమురం శ్రీను, రుక్మిణి, పాయం హరిబాబు, పూనెం నాగేశ్వరరావు, వాగే ఖాదర్‌బాబు తదితర నాయకులు పాల్గొన్నారు.

## నూరుశాతం ఉత్తీర్ణత సాధించిన పాఠశాల విద్యార్థులకు అభినందనలు

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన ఎస్ఎస్‌సీ పరీక్ష ఫలితాలలో దుమ్ముగూడెం మండలంలోని కే.రేగుబల్లి -1 గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల, నర్సాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులను ఆయా పాఠశాలలకు చెందిన ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది అభినందించారు. కే.రేగుబల్లి 1 ఆశ్రమ పాఠశాలలో గురువారం జరిగిన ఒక కార్యక్రమంలో ఆశ్రమ పాఠశాల హెచ్ఎం సావిత్రి, పలువురు ఉపాధ్యాయులు, ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను అభినందించారు. పాఠశాలలోని 83 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 83 మంది ఉత్తీర్ణత సాధించారు. పాఠశాల చరిత్రలో 100 శాతం ఉత్తీర్ణత మొదటి సారి నమోదు అయ్యిందని, పాఠశాల టాపర్స్ వర్సా సావిత్రి 534, పీ.సాయిలక్ష్మి 514, కుంజా సమీరా 498, మార్కులు సాధించారని, పాఠశాల హెచ్ఎం సావిత్రి తెలిపారు. అలాగే నర్సాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం బెక్కంటి శ్రీనివాసరావు, సిబ్బంది విద్యార్థులకు పుష్పగుచ్ఛాలు అందించి అభినందించారు. పాఠశాలలో 61 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 61 మంది ఉత్తీర్ణులై 100 శాతం ఉత్తీర్ణత సాధించారని, 500ల మార్కులకు పైగా విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని, తెలుగు మీడియంలో మండలంలోనే టాపర్‌గా వై.526 మార్కులు సాధించిందని, ఇంగ్లీష్ మీడియంలో బీ.డింపుల్ 551 మార్కులతో మండలంలో ద్వితీయ స్థానంలో నిలిచిందని పాఠశాల హెచ్ఎం బెక్కంటి శ్రీనివాసరావు తెలిపారు.



విద్యార్థులతో కలిసి విజయోత్సవాన్ని జరుపుకుని కేకులు కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## బాలికోన్నత పాఠశాల విద్యార్థులను సన్మానించిన ఎమ్మెల్యే డా.తెల్లం

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన పదవ తరగతి ఫలితాలలో మెరుగైన మార్కులు భద్రాచలం మండలంలోని బాలికోన్నత పాఠశాల విద్యార్థినిలను భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అభినందించారు. పదవ తరగతి పరీక్ష ఫలితాలలో 69 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవ్వగా 92 ఉత్తీర్ణత సాధించారు. బాలికోన్నత పాఠశాలలో ఫస్ట్‌ర్యాంకు వై.హాసిని 569/600, ద్వితీయ జానవికాసిని 551/600, తృతీయ పి. లక్ష్మీ 531/600 మార్కులు సాధించారు. అలానే 500 మార్కులకు పైగా 10 మంది, 450 మార్కులకు పైగా 20 మంది విద్యార్థులు మార్కులు సాధించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ... రాష్ట్ర ప్రభుత్వం అందించే వసతుల్లో చదువుకొని మంచి మార్కులు సాధించిన విద్యార్థులను, వారికి విద్యను అభ్యర్థించిన ఉపాధ్యాయులను, ఎంఈఓ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల హెడ్ మాస్టర్ రమా అభినందించారు.గత సంవత్సరం ప్రభుత్వం బాలిక ఉన్నత పాఠశాలలోనే చదువుకున్న కమ్మిలి కావ్య హరి సత్య శ్రీ మంచి మార్కులు సాధించినందుకు స్థానిక ఎమ్మెల్యే శాలువాతో సత్కరించారు. ఈసారి కూడా ఇంటర్ మొదటి సంవత్సరం కళాశాలలో స్టేట్ లోనే 467/470 మార్కులతో రాష్ట్రంలో రెండవ స్థానంలో నిలవడం విశేషమని,ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ ప్రవేట్ పాఠశాలలకు దీటుగా మార్కులు సాధించిన విద్యార్థులను భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అందుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కార్పెంటర్ యూనియన్ ఆధ్వర్యంలో మేడే వేడుకలు



**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**

శ్రీ వెంకటేశ్వర కార్పెంటర్ యూనియన్ కార్యాలయంలో అనుగోజు మధుసూదనా చారి అధ్యక్షతన గురువారం మేడే వేడుకలను ఘనంగా జరిగాయి. సిఐటియు భద్రాచలం సీఐటీయూ కన్వీనర్ బందారు శరత్ ఎర్రజెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యూనియన్ ముఖ్య నాయకులు అనుగోజు నాగభూషణం మాట్లాడుతూ కార్పెంటర్ యూనియన్ అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నారని, కార్మికులందరూ ఇన్సూరెన్స్ ప్రయోగించుకోవాలని, ప్రతి సభ్యుడు యూనియన్‌కి కార్యక్రమాలకు హాజరై యూనియన్ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. నాలుగు లేబర్ కోట్లు రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి అప్పారి రాము, గౌరవ అధ్యక్షులు ఏ.నర్సింహాచారి, సహాయ కార్యదర్శి చాట్ల శ్రీను, ఉపాధ్యక్షులు ఇల్లా సత్యనారాయణ, కోశాధికారి రామ్మోహన్, కమిటీ మెంబర్ తాళబత్తుల అనిల్ కుమార్,అరటి కట్లరాము, కడకుదురు హరిబాబు, ఎస్కే షరీఫ్, అనుగోజు శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## శ్రమ శక్తి అవార్డు అందుకున్న గోనె రామారావు

**సారపాక, మే 2,ప్రభాతవార్త:**

మేడే శుభ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో శ్రమశక్తి అవార్డులను ప్రధానం చేసింది. అందులో భాగంగానే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం సారపాక ఐ టీ సి పేపర్ పరిశ్రమ ఐ ఎన్ టి యు సి అధ్యక్షుడు గోనె రామారావుకి రాష్ట్ర కార్మిక శాఖలేబర్, డైరెక్టర్, ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీసెస్; డైరెక్టర్, ఎంప్లాయ్మెంట్ అండ్ ట్రెనింగ్ కమిషనర్ దానా కిషోర్, ఐఏఎస్ చేతుల మీదుగా శ్రమశక్తి అవార్డు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ... ఈ అవార్డు అందుకోవడం నాకు సంతోషంగా ఉందన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారంలో తాను ముందు ఉంటానని, నా సేవలను కార్మికులకే అంకితం చేస్తానని వివరించారు. నన్ను గుర్తించి ఈ అవార్డు ప్రధానం చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నా అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ జనక ప్రసాద్. సలహా మండలి సభ్యులు ఐ ఎన్ టీ యు సి ప్రధాన కార్యదర్శి యారం పిచ్చిరెడ్డి. సీనియర్. కార్మిక నాయకులు మారం వెంకటేశ్వర రెడ్డి. గొనె దారుగా కార్మిక నాయకులు షేక్ అబ్దుల్ సలీం తదితరులు పాల్గొన్నారు.






## శ్రీశ్రీ జయంతి కార్యక్రమం కవి ప్రసాద్‌కు సన్మానం



**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**

మహాకవి శ్రీ శ్రీ జయంతి సందర్భంగా భద్రాచలంలోని పెన్షనర్ భవన్ వేదికగా శ్రీ శ్రీ కళావేదిక భద్రాద్రి కమిటీ ఆధ్వర్యంలో జాతీయ మహిళా అధ్యక్షురాలు చిట్టే లలిత కవిగాయక సమ్మేళనాన్ని ఏర్పాటు చేసారు. అభ్యుదయ కవిత్వానికి వారధి అయిన శ్రీ శ్రీ ని స్మరిస్తూ నివాళి అర్పించారు. దాదాపూ ముప్పై మంది కవులు గాయకులు కవితలతో, శ్రీశ్రీ వ్రాసిన పాటలతో అలరించారు. సభలోని ప్రముఖులు శ్రీశ్రీ మహాప్రస్థానాన్ని గుర్తు చేసుకుంటూ శ్రీశిని స్ఫూర్తిగా తీసుకుని వర్ధమాన కవులు ముందుకు సాగాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు కేశబోయిన ప్రసాద్ ... జాతీయంగా జావెలిన్ త్రోలో బంగారు పతకాన్ని సాధించి భద్రాచలానికి ఖ్యాతిని తెచ్చినందుకు అభినందిస్తూ సన్మానించారు.ఈ కార్యక్రమంలో కన్వీనర్ పద్మావతి, ప్రధాన కార్యదర్శి కనకదుర్గ, కవులు, కళాకారులు, పాల్గొని సభను జయప్రదం చేసారు.

## కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నల్ల చట్టాలను వెనక్కి తీసుకోవాలి

### -సిపిఐ జిల్లా సమితి సభ్యులు అడ్డగర్ల తాతాజీ



**చర్ల, ప్రభాతవార్త :**

మేడే సందర్భంగా గురువారం చర్ల మండల లోని సీపీఐ, గ్రామ శాఖలలో, కార్మిక అడ్డాలలో, చర్ల మండల కేంద్రంలో సిపిఐ, ఏఐటీయూసీ, అనుబంధ ప్రజా సంఘాలు, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్, హమాలీ వర్కర్స్ యూనియన్, పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ సీపీఐ,ఏఐటీయూసీ ఆధ్వర్యంలో డీజే సౌండ్స్ సిస్టం, ఆనంద నృత్యాలు, భారీ ప్రదర్శన నిర్వహించారు. మొదటగా సిపిఐ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసినటువంటి అరుణ పతాకాన్ని సిపిఐ జిల్లా సమితి సభ్యులు అడ్డగర్ల తాతాజీ ఎగరవేశారు. అదే విధంగా పలు కూడళ్లలో ఏర్పాటు చేసిన అరుణపతాకాన్ని వివిధ నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు జిల్లా సమితి సభ్యులు అడ్డగర్ల మండల కార్యదర్శి రూప పోతయ్య, నూప తిరుపతిరావు, పాలవంచ రామారావు, పాలెం సత్యనారాయణ, మునిగెల రామారావు, కోడి రెక్కల రాజారావు, మల్లన్న, నాగేశ్వరరావు, నాని, పెళ్లి భద్రం, కట్టం నాగేశ్వరరావు, ఉప్పులూరి వెంకట నరసమ్మ, ఉప్పులూరి నాగరాజు, సిరిగిరి దుర్గారావు, కోటి ముచ్చర్రావు, చల్లా లక్ష్మీనారాయణ, గుంజి మాల్యాద్రి, సాయిల్ తిరుపతిరావు, నంబూరి నాగేశ్వరరావు, అనిల్, రాజేష్, వెంకట్రావు, సత్యనారాయణ, ఆదినారాయణ, రవి, ఏకయ్య, రాము, నరసింహారావు ,రమణయ్య, మహేష్, తేజ,బిల్డింగ్ వర్కర్స్, హమాలి వర్కర్స్, పెయింటింగ్ వర్కర్స్, యూనియన్ల నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వ మేడే వేడుకల్లో యారం పిచ్చిరెడ్డి

**బూర్గంపహాడ్, మే 2 ,ప్రభాతవార్త:**

మే డే సందర్భంగా హైదరాబాద్ రవీంద్రభారతిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన మేడే వేడుకల్లో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి,మినిమం వెజ్ బోర్డ్ చైర్మన్ జనక ప్రసాద్ తో కలిసి బోర్డ్ సభ్యులు ఐ టి సి ఐ ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి యారం పిచ్చిరెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని శాలువాతో సత్కరించి భద్రాచల సీతారామచంద్ర స్వామి ప్రతిమను అందజేశారు. ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు.



# భారీ ఈదురు గాలులు, వర్షాలకు తెగిపోయిన విద్యుత్ తీగెలు


- దెబ్బతిన్న పిన్ ఇన్సులేషన్లు

- మరమ్మతు పనుల్లో నిమగ్నమైన విద్యుత్ అధికారులు

కొత్తగూడెం, మే 1 - ప్రభాతవార్త:



నిన్న రాత్రి సంభవించిన భారీ ఈదురుగాలులు, వర్షాల వలన భద్రాద్రి కొత్తగూడెం సర్కిల్ పరిధిలో పలు చోట్ల చెట్లు విరిగి లైన్ ల మీద పడటంతో స్థంబాలు విరిగిపడిపోయినాయని, పిన్ ఇన్సులేటర్ లు దెబ్బతిన్నాయని, లైన్లు తెగిపోయినాయని భద్రాద్రి కొత్తగూడెం సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ జి.మహెందర్ తెలిపారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా రాత్రంతా విద్యుత్ పునరుద్దరణ పనులు నిమగ్నమైన సిబ్బంది వెంటనే విద్యుత్ పున్నరుద్దరణ పనులు చేపట్టి విద్యుత్ సరఫరా అందించామన్నారు. సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి, ఇతర అధికారులు కంట్రోల్ రూమ్ నుండి నిరంతరం సరఫరా తీరు తెన్నులను పర్యవేక్షిస్తూ, పలు సూచనలు చేశారని తెలిపారు. సరఫరా మెటీరియల్ అందుబాటులో ఉంచుకున్నామని, ఇప్పటి వరకు 40 స్థంబాలు నేల కొరిగినయని చెప్పారు. 33/11 కేవీ యానంబైలు, రేగళ్ళ సబ్‌స్టేషన్ల పరిధిలో 33 కేవీ లైనులో టవర్ పైన కండక్టరు తెగి, 33 కేవీ ఇన్సులేటర్లు డామేజి కావటం వలన విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగగా, వెంటనే విద్యుత్ సిబ్బంది స్పందించి యుద్ధప్రాతిపదికన పునరుద్దరణ పనులు త్వరగతిన పూర్తి చేసి ఆ ప్రాంతాలకు ఉదయం 11.00 గంటలకు విద్యుత్ సరఫరా చేయడం జరిగింది. అశ్వారాపుపేట మండలంలోని వినాయకపురం 33కేవీ లైనుపై మరియు గుండాల మండలంలోని మామకన్ను 33 కేవీ లైనుపై చెట్టు కొమ్మలు పడి విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగగా, వెంటనే విద్యుత్ సిబ్బంది స్పందించి యుద్ధ ప్రాతిపదికన పునరుద్దరణ పనులు త్వరిగతిన పూర్తి చేసి ఆ ప్రాంతాలకు ఆ రాత్రే విద్యుత్ సరఫరా చేయడం జరిగింది. 11 కేవీ లైన్లలో కొత్తగూడెంలో బస్టాండ్, రుద్రంపూర్ ఫీడర్లలో, మణుగూరులో రామనుజవరం ఫీడర్ పరిధిలోని ప్రాంతాలలో చెట్లు, చెట్టు కొమ్మలు పడి



విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగగా, వెంటనే విద్యుత్ సిబ్బంది స్పందించి యుద్ధప్రాతిపదికన పునరుద్దరణ పనులు త్వరిగతిన పూర్తి చేసి ఆ ప్రాంతాలకు వెంటనే విద్యుత్ సరఫరా చేయడం జరిగింది. గుండాలలో కాచనపల్లి ఫీడర్, మరియు మోరంబల్లి బంజర్ సబ్‌స్టేషన్, ఉప్పుసాక ఫీడర్ పరిధిలోని ఉప్పుసాక ఎస్టీ కాలనీ ప్రాంతాలలో కండక్టరు తెగి, 10 పోల్స్ విరిగిపోయి గృహ విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగగా, వెంటనే విద్యుత్ సిబ్బంది స్పందించి యుద్ధప్రాతిపదికన పునరుద్దరణ పనులు త్వరిగతిన పూర్తి చేసి(10 పోల్స్ వేసి) ఆ వినియోగదారులకు మధ్యాహ్నం 2.00 గంటలకు విద్యుత్ సరఫరా చేయడం జరిగింది. ఈ భారీ ఈదురుగాలులు, వర్షాల వలన ఎక్కువగా విద్యుత్ శాఖకు నష్టం వాటిల్లిందని మరియు మెరుగైన సరఫరా అందించడానికి అహర్నిశలు నిబద్ధతతో పనిచేస్తున్నామని వివరించారు. ప్రజల సహకారంతో క్షేత్ర స్థాయిలో ఉండి పునరుద్దరణ పనులు వేగవంతంగా అయ్యేలా శ్రమిస్తున్నామని, ఎక్కడ విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడిన హుటాహుటిన సిబ్బంది చేరుకొని విద్యుత్ సరఫరా అందిస్తున్నామని స్పష్టం చేశారు. విద్యుత్ సరఫరా పునరుద్దరణలో పాల్గొన్న విద్యుత్ అధికారులను, సిబ్బందిని మరియు కాంట్రాక్టు లేబర్ ను సూపెరింటెండింగ్ ఇంజనీర్ జి.మహెందర్ అభినందించారు.

# ప్రపంచ వ్యాప్తంగా జరుపుకునే ఏకైక పండుగ మేడే

- చికాగో అమరవీరుల స్ఫూర్తితో కార్మిక, కర్షకులు రాజ్యాధికారం కోసం పోరాడాలి

- మేడే వేడుకల్లో ఎమ్మెల్యే కూనంనేని



కొత్తగూడెం, మే 1 - ప్రభాతవార్త:

కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని కార్మిక క్షేత్రాలు, కార్మిక వాడలు, ఉద్యోగ క్షేత్రాలు, బస్తీలు, గ్రామాల్లో ఎర్రజెండా రెపరెపలాడింది. సిపిఐ, అనుబంధ ప్రజాసంఘాలు, ఏఐటీయూసీ అనుబంధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో గురువారం నియోజకవర్గ వ్యాప్తంగా 283 కేంద్రాల్లో మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయాలు, విద్యానగర్ బైపాస్ రోడ్డు, గ్రామపంచాయతి కార్యాలయం, ఆటో, హమాలీ, సింగరేణి ప్రధాన కార్యాలయం, రైతుబజార్, భవన నిర్మాణ కార్మికుల అడ్డా తదితర ప్రధాన సెంటర్లలో సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు మేడే జెండాను ఆవిష్కరించారు, చికాగో అమరవీరులకు నివాలులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభల్లో కూనంనేని మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా జరుపుకునే ఏకైక పండుగ మేడే అని అన్నారు. 1886లో అమెరికాలోని చికాగో నగరంలో ఎనిమిది గంటల పనివిధానంకోసం జరిగిన సమ్మె సందర్భంగా పాలకులు, యాజమాన్యం జరిపిన కాల్పుల్లో మరణించిన కార్మికుల రక్తంతో తడిసిందే ఈ ఎర్రజెండాఅని పేర్కొన్నారు. వారి అమరత్వంతోనే ఎనిమిది గంటల పనివిధానంతోపాటు అనేక కార్మిక చట్టాలు, హక్కులు ఏర్పడ్డాయని, చికాగో అమరుల స్ఫూర్తితో భారతదేశంతోపాటు ప్రపంచ వ్యాప్తంగా జరిగిన ఉద్యమాలకు ఏలికలు దిగిరాక తప్పలేదన్నారు. బ్రిటీష్ రాజ్యంలో, ఆ తర్వాత స్వతంత్ర భారతంలో పోరాడి, త్యాగాలు చేసి సాధించుకున్న కార్మికుల హక్కులను ఏకమొత్తంగా బిజెపి ప్రభుత్వం రద్దు చేసే కుట్రలకు పాల్పడుతోందని విమర్శించారు. చట్టసభల్లో ఉన్న మందబలంతో కార్మిక,



ఉద్యోగ, ప్రజా, రైతు వ్యతిరేక చట్టాలను తీసుకువచ్చిందని, లాభాల్లో నడుస్తున్న సింగరేణి గనులు, రవాణా, టెలికాం, రైల్వే, బ్యాంకులు, ఎలసి, రక్షణ రంగం, ఇస్రో లాంటి తదితర ప్రభుత్వరంగ సంస్థలను కూడా ఆదాని, అంబానీ లాంటి పెట్టుబడిదారులకు అప్పనంగా కట్టబెట్టిందని విమర్శించారు. ప్రజల కోసం కాకుండా ఆర్థిక బకాసురులకు, ఆర్థిక నేరగాళ్ళగా మోదీ ప్రభుత్వం కొమ్ముకాస్తోందని ఆరోపించారు. కులాలు, మతాలు, ప్రాంతాల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతూ పబ్బంగడుకుంటుందేతప్ప దేశ ప్రజలకు మోడీ ప్రభుత్వం చేసింది శూన్యమని అన్నారు. రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని అంతం చేసేలా బిజెపి వ్యవహరిస్తోందని, దీన్ని తిప్పికొట్టాల్సిన అవసరం ఉందని, సామ్రాజ్యవాద శక్తుల చేతిలో మగ్గుతున్న శ్రమకవర్గాన్ని రక్షించేది ఎర్ర జెండానేని అన్నారు. 139వ మేడే స్ఫూర్తితో ప్రజాస్వామ్య రక్షణ, కార్మిక హక్కులు, ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కోసం కమ్యూనిస్టు పార్టీ నిర్వహించే పోరాటాల్లో ప్రజలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమాల్లో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు దుర్గరాసి వెంకటేశ్వర్లు, చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు వాసిరెడ్డి మురళి, కంచర్ల జమలయ్య, జి వీరాస్వామి, జి నగేష్, కందుల భాస్కర్, భూక్యా శ్రీనివాస్, రత్నకుమారి, పొలమూరి శ్రీనివాస్, దీటి లక్ష్మీపతి, బానోత్ గోవిందు, వంగ వెంకట్, ఆహీమ్, రమణమూర్తి, నిమ్మగడ్డ వెంకటేశ్వర్ రావు, మాచర్ల శ్రీనివాస్, పోరెడ్డి శ్రీనివాసరెడ్డి, ధర్మరాజు, యూసుఫ్, నేరెళ్ల శ్రీనివాస్, బోయిన విజయ్ కుమార్, లక్ష్మి, ధనలక్ష్మి, భాగ్యలక్ష్మి, షాహీన్, బత్తుల సత్యనారాయణ, నేరెళ్ల రమేష్, ఆరెల్లి కృష్ణ, అబ్బులు, జహీర్, విజయలక్ష్మి, సప్పిడి కోటేశ్వరరావు, షమీమ్ తదితరులు పాల్గొన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# డీఎంహెచ్‌వో ఆఫీస్ ఇంచార్జి ఏవోగా డాక్టర్ సుకృత



కొత్తగూడెం, మే 1 - ప్రభాతవార్త:

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం ఇంచార్జి అడ్మినిస్ట్రేటీవ్ ఆఫీసర్‌గా డాక్టర్ సుకృత బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో డాక్టర్ భాస్కర్ నాయక్ చేతుల మీదుగా ఆమె నియామక పత్రాన్ని అందుకున్నారు. అనంతరం బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ మధువరణ్, డాక్టర్ స్పందన, డాక్టర్ తేజశ్రీ, డిప్యూటీ డెమో ఫైజ్ మొహియుద్దీన్, సీహెచ్‌వో నాగభూషణం, సూపరింటెండెంట్‌లు సుదర్శన్, చింగోజీ, జూనియర్ అసిస్టెంట్‌లు ఉమామహేశ్వరి, ధనుజ, అటెండర్ వరలక్ష్మీలు పాల్గొన్నారు.

# ఐఎన్‌టీయూసీ కార్యాలయంలో మేడే



రుద్రంపూర్, మే 1 - ప్రభాతవార్త:

కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్, కార్పొరేట్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ పీతంబార్ రావు ఆధ్వర్యంలో మేడే వేడుకలు నిర్వహించారు. సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజన్ పాల్గొని కార్మిక దినోత్సవ సందర్భంగా జెండా ఆవిష్కరించి కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ... చికాగో ( అమెరికా ) కార్మిక వర్గం రక్తం చిందించింది అని ఉరి కొయ్యలను ఐటం లెక్క చేయక సాధించిన పోరాటాల ఫలితంగానే ఎనిమిది గంటల పనిని ప్రపంచం ఆమోదించవలసి వచ్చిందని, ఒకనాడు కరువుతో అల్లాడి లక్షలాదిమంది అమ్మానుషంగా చంపివేయటం జరిగింది అని వ్యవసాయ రంగం విప్లవాత్మక మార్పులతో ప్రపంచానికే తిండి గింజలు అందించే శక్తి వచ్చిందని కరువు కాటకాల నుంచి బయటపడ్డారు. 29 చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్ గా ఆమోదించి అమలు చేయడం వల్ల కార్మికులు చాలా నష్టపోతున్నారని వారు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు సెంట్రల్ సెక్రటరీ అభిషేక్ మరియు సెంట్రల్ కమిటీ మెంబెర్స్ నాగభూషణం, రాజేశ్వరరావు గారు, స్వామి, పరమేష్, చిన్నీ, విప్లవ రెడ్డి,పోశం శ్రీనివాస్,వలస కుమార్, సుధాకర్, శ్రీనివాస్ రెడ్డి, కొత్తగూడెం కార్పొరేట్ బ్రాంచ్ సెక్రటరీలు లలితా లక్ష్మీ, మహేష్ కుమార్ గారు, అశోక్ వెంకటస్వామి, జల్లి కిరణ్,మరియు పిట్ సెక్రటరీ చిలక రాజయ్య, గోపి కుమార్, సత్తార్ పాషా, సురేందర్, జల్లారపు శ్రీనివాస్, సోమశేఖర్, రామస్వామి, రవీందర్, సాంబమూర్తి, భరత్, శ్రీనివాస్, కృష్ణ మధు, రెహమాన్, రాజు శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

# కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటం చేద్దాం

- పోరాటాలకు స్ఫూర్తి మేడే

- ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

**పాల్వంచం టౌన్, మే 1 – ప్రభాతవార్త:**

కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటం చేద్దామని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభసభ్యులు కూనంనేని సాంబశివరావు పిలుపునిచ్చారు. 139వ మే డే సందర్భంగా పాల్వంచ పట్టణ, మండల పరిధిలోని 60 సెంటర్లలో, ఏఐటియుసి అనుబంధ ప్రజాసంఘాలు కార్యాలయాల వద్ద అరుణ పతాకాలను ఆవిష్కరించారు. అనంతరం మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ ఎనిమిది గంటల పని విధానం కోసం చికాగో నగరాన ఉవ్వెత్తున సాగైన పోరాటంలో ఎందరో కార్మికులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాటం చేసారని అన్నారు. ఆనాటి పోరాటమే ఎనిమిది గంటల పని విధానంని, కార్మిక చట్టాలని, చికాగో అమరుల స్ఫూర్తితో నేటి పాలకుల పై పోరాటాలకు కార్మికలోకం సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. కార్మిక వర్గానికి అనేక హామీలు గుప్పించిన అధికారంలోకి వచ్చినా కేంద్రంలోని బిజెపి సర్కార్ అధికారం చేపట్టిన తరవాత అనేక పోరాటాలుతో సాధించిన కార్మిక చట్టాలను సవరించి యాజమాన్యాలకు, కార్పొరేట్ సంస్థలకు, పెట్టుబడిదారులకు అనుకూలంగా మార్చేందుకు కుట్ర చేస్తోందని ఆరోపించారు. ఈ కుట్రలను కార్మిక వర్గం ఉద్యమాలతోనే తిప్పికొట్టి సంక్షేమ చట్టాలను పరిరక్షించుకోవాలని పిలుపునిచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కనీస వేతన చట్టం, పారిశ్రామిక చట్టాలను సవరణ చేయడంతోపాటు సంస్కరణలు పేరుతో ఉద్యోగులను, కార్మికులను తొలగించేందుకు ప్రయత్నిస్తున్నారన్నారని, ప్రభుత్వాల దుశ్చర్యలను కార్మికువర్గ పోరాటంతో ఎదిరించి హక్కులను కాపాడుకోవాలని అన్నారు. ఈ




కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా, రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాస్, పట్టణ కార్యదర్శి అడుసుమిల్లి సాయిబాబా, మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, జిల్లా సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు, ఉప్పుశెట్టి రాహుల్, గుండాల నాగరాజు, డీ సుధాకర్, వీ పద్మజ, సీపీఐ, ఏఐటియుసి నాయకులు వీసంశెట్టి విశ్వేశ్వరరావు, అన్నారపు వెంకటేశ్వర్లు, ఇట్టి వెంకట్రావు, చెన్నయ్య, నరహరి నాగేశ్వరరావు, శనగరపు శ్రీనివాస్, మన్నెం వెంకన్న, ఉప్పుశెట్టి సునీల్ కుమార్, కోరే కృష్ణ, కాసర్ల రామారావు, శెట్టి చేరాలు, జకరయ్య బిక్కులాల్ కొంగర అప్పారావు వల్లపు యాకయ్య, నిమ్మల రాంబాబు, కుర్రు రమేష్, ఇరుకులపాటి సుధాకర్, కొత్త సురేష్, పెద్ద వెంకటరామయ్య, రంజిత్, చెంచలపురి శీను, వెంకన్న, శివరామకృష్ణ, దుర్గా, నాగలక్ష్మి, రవి, కిరణ్, సత్యనారాయణ, కృష్ణవేణి, ఎండి పాషా, నారుపోగు రామయ్య, రమేష్, వెంకన్న, ఆదినారాయణ, సూరజ్, సత్యనారాయణ, మంజునాథ్, ఈసం రవి, వేములపల్లి శీను, అమృత రావు తదితరులు పాల్గొన్నారు.




## పెద్దమ్మతల్లికి ఘనంగా సువర్ణ పుష్పార్చన

**పాల్వంచం టౌన్, మే 1 – ప్రభాతవార్త:**



మండలంలోని కేశవాపురం – జగన్నాథపురం గ్రామంలో వెలిసిన పెద్దమ్మతల్లి అమ్మవారికి సువర్ణ పుష్పార్చన ఘనంగా నిర్వహించారు. 108 సువర్ణ పుష్పాలతో అర్చకులు పుష్పార్చన చేశారు. ఆలయ ఈవో రజినికుమారి ఆధ్వర్యంలో అమ్మవారికి ఈ పుష్పార్చన జరిగింది. ఆలయ పాలకమండలి ఛైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, ధర్మకర్తలు పెండ్లి రామిరెడ్డి, చెవుగాని పాపారావులు పాల్గొన్నారు.

## కృష్ణవేణి విద్యార్థులను అభినందించిన కలెక్టర్, ఎమ్మెల్యే

**లక్ష్మీదేవిపల్లి, మే 1 – ప్రభాతవార్త:**



ఇటీవల ప్రకటించిన ఇంటర్ పలితాల్లో రాష్ట్రస్థాయి మార్కులు సాధించిన కృష్ణవేణి జూనియర్ కాలేజీ విద్యార్థులను కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావులు అభినందించారు. సీనియర్ ఇంటర్ ఎంపీసీలో వెయ్యి మార్కులకు 994 మార్కులు సాధించిన హాసిని, బైపీసీలో వెయ్యి మార్కులకు 994 మార్కులు సాధించిన జోష్నలను ప్రశంసించారు. అదే విధంగా జూనియర్ ఇంటర్‌లో 468 మార్కులు సాధించిన భువనకృతి, పవిత్రలను, బైపీసీలో 436 మార్కులు సాధించిన అయేషాలను అభినందించారు.

# కులగణన చారిత్రాత్మక నిర్ణయం

- రాజకీయాలకు అతీతంగా మద్దతివ్వండి ఇది మోదీ సర్కార్ ఘనతే..

- బిజెపి మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్

**లక్ష్మీదేవిపల్లి, మే 1 – ప్రభాతవార్త:**

ప్రధాని మోదీ నాయకత్వంలో రాజకీయ వ్యవహారాల క్యాబినెట్ కమిటీ రాబోయే జనాభా లెక్కింపులో కులగణనను చేర్చాలని తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమైందని బీజేపీ మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్ అన్నారు. రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలు, కుల సంఘాలు, మేధావులు, విద్యావేత్తలు దీనికి సహకరించాలని వారు విజప్తి చేశారు. కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయంతో దేశవ్యాప్తంగా ప్రజలకు ఎంతో ప్రయోజనం కలగబోతోందని, అత్యంత శాస్త్రీయంగా కేంద్రం నిర్వహించే ఈ సర్వేలో కులాల వారీగా జనాభా వివరాలు తెలుస్తాయని పేర్కొన్నారు. ఏ కులానికి నష్టం వాటిల్లకుండా రిజర్వేషన్ల అమలులో న్యాయం జరుగుతుందని అన్నారు. మోదీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని కాంగ్రెస్ విజయమంటూ ఆ పార్టీ నేతలు ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటని మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్ విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ కులగణనకు వ్యతిరేకి అని, ఆ పార్టీ ఏనాడూ దేశవ్యాప్తంగా కులగణన



నిర్వహించకపోవడమే ఇందుకు నిదర్శనమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన కులగణన సర్వే తప్పుల తడక అని ఆరోపించారు. కేంద్రం తీసుకున్న కులగణన నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు గాంధీ నాయక్ చెప్పారు. దేశంలో కొన్ని ఏళ్ల తర్వాత మోదీ ఈ ప్రక్రియను తిరిగి ప్రారంభించడం పారదర్శక పాలనకు నిదర్శనమని గాంధీ కొనియాడారు. దేశాన్ని 48 ఏళ్లపాటు పాలించిన కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఏనాడు బీసీల జనగణన చేపట్టలేదని పార్లమెంట్ కో కన్వీనర్ జల్లారపు శ్రీనివాసరావు విమర్శించారు. బీజేపీ 2014లో ఒక ఓబీసీ బిడ్డను ప్రధానమంత్రిని చేసిందని, కేంద్ర మంత్రివర్గంలో 27 మంది ఓబీసీలను, 12 మంది ఎస్సీలను, 8 మంది ఎస్టీలను, 5 గురు మైనారిటీలకు స్థానం కల్పించిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో. గోవిందా చారి. కవిత. ధనలక్ష్మి. పారపర్తి వెంకన్న .నవీన్ కుమార్ అరుణ. కళాశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## మేడే సందర్భంగా కాపు కృష్ణకు సన్మానం

**కొత్తగూడెం, మే 1 – ప్రభాతవార్త:**



ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే సందర్భాన్ని పురస్కరించుకుని హైదరాబాద్ లో టి బి జి కె యస్ గౌరవ అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తన స్వగృహంలో బి ఆర్ యస్ పార్టీ అనుబంధ కార్మిక సంఘాల నాయకులతో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.. దేశ, రాష్ట్ర ప్రగతి కోసం కష్టించి పనిచేస్తున్న శ్రమజీవులకు అండగా నిలబడి వారి సంక్షేమం కోసం హక్కుల సాధన కోసం వారి వెంట నిలబడి నిస్వార్థంగా సేవలు అందిస్తున్న ఆయా కార్మిక సంఘాల నాయకుల సేవలను గుర్తించి మే డే దినోత్సవం సందర్భంగా టి బి జి కె యస్ గౌరవ అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత శాలువ కప్పి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అందులో భాగంగా టి బి జి కె యస్ ముఖ్య ప్రధాన కార్యదర్శి కాపుకృష్ణ ని కార్మిక వర్గానికి అందిస్తున్న నిస్వార్థ సేవకు ఆయనకు అరుదైన గౌరవం లభించింది..టి బి జి కె ఏస్ రాష్ట్ర అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి సమక్షంలో టిబిజికెఏస్ గౌరవ అధ్యక్షురాలు ఎమ్మెల్సీ శ్రీమతి కల్వకుంట్ల కవిత శాలువ కప్పి ఘనంగా సత్కరించి మేడే శుభాకాంక్షలు తెలిపారు... పెట్టుబడి దారి శ్రమ దోపిడీ నుంచి కార్మిక వర్గాన్ని కాపాడాలని మే డే స్ఫూర్తితో పోరాట వారసత్వం కొనసాగిస్తూ కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తగిన గుణపాఠం చెప్పాలని ఆమె పిలుపునిచ్చినట్టు ఆయన తెలిపారు.

## బాధ్యతలు స్వీకరించిన మెజిస్ట్రేట్ రవికుమార్

**కొత్తగూడెం లీగల్, మే 1 – ప్రభాతవార్త:**



కొత్తగూడెం రెండవ అదనపు జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్‌గా బి. రవికుమార్ గురువారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్‌ను మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేశారు. ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కె.కిరణ్ కుమార్ పాల్గొన్నారు. అనంతరం కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, సీనియర్, జూనియర్ న్యాయవాదులు మెజిస్ట్రేట్ రవికుమార్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## జిల్లా ప్రధాన న్యాయమూర్తిని కలిసిన ట్రైనీ కలెక్టర్



**కొత్తగూడెం లీగల్, మే 1 – ప్రభాతవార్త:**

జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ ను గురువారం ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమం లో స్పెషల్ జ్యూడిషల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ మెండు రాజమల్లు పాల్గొన్నారు.

## ఘనంగా మేడే

**కొత్తగూడెం టౌన్, మే 1 – ప్రభాతవార్త:**

కొత్తగూడెం బిల్డింగ్ కన్స్రక్షన్ అల్ వర్కర్స్ అసోసియేషన్ ఆఫిసు నందు మే డే జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం నికి హాజరైన యూనియన్ నాయకులు అధ్యక్షులు గాజుల రాంచందర్. బండ్ల కృష్ణా, నామొజు గోవిందా చారి, వెంకటేశ్వర్లు, పుల్లయ్య, హాఫిస్, చందర్, రమణ, లగడపాటి రమేష్, లక్ష్మీనారాయణ, బ్రహ్మం ఇతర నాయకులు. పాల్గొన్నారు.



## బడుగు, బలహీన వర్గాల సమస్యల కోసం జీవితాంతం పోరాడిన సుందరయ్య: సిపిఎం



**బోనకల్, ప్రభాతవార్త :**

సిపిఎం దక్షిణ భారతదేశ నిర్మాత, ఆల్ ఇండియా మాజీ కార్యదర్శి అమరజీవి పుచ్చలపల్లి సుందరయ్య బడుగు, బలహీన వర్గాల సమస్యల కోసం తన జీవితాంతం పోరాటం చేశారని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దొండపాటి నాగేశ్వరరావు జిల్లా సీనియర్ నాయకులు చింతలచెరువు కోటేశ్వరరావు మండల కార్యదర్శి కిలారు సురేష్ అన్నారు. సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో పుచ్చలపల్లి సుందరయ్య 112వ జయంతి వేడుకలను స్థానిక సిపిఎం కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటానికి దొండపాటి నాగేశ్వరరావు, చింతలచెరువు కోటేశ్వరరావు, కిలారు సురేష్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుచ్చలపల్లి సుందరయ్య తన జీవితాంతం శ్రామిక వర్గం కోసమే పోరాటాలు చేశారన్నారు. కుల వివక్షత కోసం కుల నిర్మూలన కోసం ఎన్నో పోరాటాలు నిర్వహించి తొలుత తన ఇంటి నుంచే ఈ పోరాటాలు ప్రారంభించారన్నారు. వ్యవసాయ కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వారి సమస్యల పరిష్కారం కోసం వ్యవసాయ కార్మిక సంఘాన్ని స్థాపించారు అన్నారు. దేశంలో మొట్టమొదటగా పార్లమెంట్ కి సైకిల్ పై వెళ్లిన మహోన్నతమైన వ్యక్తి పుచ్చలపల్లి సుందరయ్య అన్నారు. పార్లమెంటులో సుందరయ్య మాట్లాడుతుంటే ఆనాటి కాంగ్రెస్ నాయకులు సైతం అనుసరించే వారన్నారు. పుచ్చలపల్లి సుందరయ్య జీవితం నేటి తరానికి ఆదర్శం అన్నారు. ఆయన జీవితం ఎన్నో మలుపులు తిరుగుతూ ఎంతోమంది జీవితాలకు ఆదర్శంగా నిలుస్తూ వచ్చిందన్నారు. అత్యంత భూస్వామే కుటుంబంలో పుట్టినప్పటికీ తన జీవితాంతం పేద ప్రజల కార్మికుల హక్కుల కోసమే పోరాటం నిర్వహించారన్నారు. ఆయన పోరాట స్ఫూర్తితోనే ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తున్నామని భవిష్యత్తులో మరిన్ని ప్రజా పోరాటాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు తెల్లాకుల శ్రీనివాసరావు, గుగులోతు పంతు, గుగులోతు నరేష్, ఉప్పర శ్రీను, బుక్యా జాలు, బోయినపల్లి వీరబాబు, ఏసుపోగు బాబు, మచ్చ గురవయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పెట్టుబడి దారి విధానాలకు వ్యతిరేకంగా కార్మిక వర్గం ఐక్య ఉద్యమాలు నిర్వహించాలి

**- సిపిఎం రాష్ట్ర కమిటీ మాజీ సభ్యురాలు బుగ్గవీటి సరళ**

**- ముష్టికుంట్లలో ఘనంగా మేడే వేడుకలు**

**- ఎర్ర చీరలు, ఎర్ర చొక్కాలతో గ్రామంలో ఖేరెడ్ ర్యాలీఖి నిర్వహించిన సిపిఎం శ్రేణులు**



**బోనకల్, ప్రభాతవార్త :**

పెట్టుబడిదారీ విధానాలకు వ్యతిరేకంగా కార్మికు వర్గం ఐక ఉద్యమాలు నిర్వహించాలని అప్పుడే ఎర్రజెండా లక్ష్యం నెరవేరినట్లు అవుతుందని సిపిఎం మాజీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బుగ్గవీటి సరళ కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. మండల పరిధిలోని ముష్టికుంట గ్రామంలో సిపిఎం సిఐటి ఆధ్వర్యంలో గురువారం మే డే వేడుకలను రంగ రంగ వైభవంగా నిర్వహించారు. మహిళలు ఎర్ర చీరలు పురుషులు ఎర్ర చొక్కా తెల్ల పాయింట్ వేసుకుని గ్రామంలోని పురవీధుల గుండా రెడ్ ర్యాలీ ఘనంగా నిర్వహించారు. సిపిఎం కార్యాలయం వద్ద సిపిఎం పతాకాన్ని బుగ్గవేటి సరళ ఎగరవేశారు. గ్రామంలోనే వివిధ కూడలలో ఏర్పాటుచేసిన సిపిఎం దిమ్మలపై సిపిఎం సీనియర్ నాయకులు కొంగర వెంకటనారాయణ మాజీ సర్పంచ్ కొమ్ము శంకర్రావు సిపిఎం మండల కమిటీ సభ్యులు దొప్ప కొరివి వీరభద్రం, కందికొండ శ్రీనివాసరావు, బంధం శ్రీనివాసరావు, పిల్లలమర్రి వెంకట అప్పారావు, బూర్గుల అప్పాచారి, పిల్లలమర్రి నాగేశ్వరరావు, బొడ్డుపల్లి కోటేశ్వరరావు సిపిఎం పతాకాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా బుగ్గ వేటి సరళ, కొంగర వెంకటనారాయణ కందికొండ శ్రీనివాసరావు, బంధం శ్రీనివాసరావు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక చట్టాలను అమలు చేయకుండా పెట్టుబడిదారీ విధానాలకు ఉపయోగపడే చట్టాలను మాత్రమే అమలు చేస్తున్నారని విమర్శించారు. చికాగో నగరంలో పెట్టుబడిదారీ విధానానికి వ్యతిరేకంగా కార్మిక వర్గం జెండా ఎర్రజెండా కార్మికుల రక్తం నుంచి పుట్టింది అన్నారు. ఎర్రజెండా లక్ష్యం కార్మికుల హక్కుల సాధన కోసం పుట్టిందన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్కొక్కటిగా కార్మిక చట్టాలను రద్దు చేసుకుంటూ వస్తుందన్నారు. ఉన్న చట్టాలను అమలు చేయకుండా పెట్టుబడిదారీ విధానాలకు అనుకూలంగా ఉండే కార్మిక చట్టాలను తీసుకువస్తూ కార్మికుల శ్రమ దోపిడీని చేస్తుందని విమర్శించారు. బిజెపి ప్రభుత్వం మతాల, కులాల పేరుతో దేశాన్ని విచ్ఛిన్నం చేయాలని చూస్తుందని ఈ ప్రయత్నాలను కార్మిక వర్గం తిప్పి కట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాలు వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బంధం వెంకటరాజ్యం, షేక్ హస్సన్, దారగాని కొండలు, బోయినపల్లి కృష్ణమూర్తి, బొడ్డుపల్లి నాగచంద్రుడు, బొడ్డుపల్లి బ్రహ్మాం, బొడ్డుపల్లి కోటేశ్వరరావు, పిల్లల మరి నాగేశ్వరరావు, బొడ్డుపల్లి పుష్పావతి, బొడ్డుపల్లి రాఘవమ్మ, గద్దె భూషమ్మ, పిల్లలమర్రి ఝాన్సీ, కందికొండ నాగమణి, కొమ్మినేని భద్రమ్మ, బొడ్డుపల్లి నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## వాడవాడన ఎగిరిన అరుణ పతాకం

**- వామపక్షాలు ఉపాధ్యాయ ఉద్యోగ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మేడే వేడుకలు**



**మధిర మే 1 ప్రభాతవార్త:** ప్రపంచ కార్మికుల దినోత్సవం మే డేని పురస్కరించుకొని గురువారం మధిర మండల కేంద్రంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. వామపక్ష పార్టీలు సిపిఐ సిపిఎం లతోపాటు పి ఆర్ టి యు యుటిఎఫ్, ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్, కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని సిపిఐ ఎఐటియుసి మధిర పట్టణ మరియు మండల కమిటీల ఆధ్వర్యంలో 139వ మేడే ఉత్సవాలను వివిధ గ్రామాల్లో, పట్టణ కూడలిల్లో ఎర్రజండాలను, పార్టీ పతాకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశంలో వామపక్ష ఉద్యమం ద్వారా కార్మిక కర్షక ఉద్యోగ ఉపాధ్యాయ వర్గాలకు కనీస వేతన చట్టం, ఉద్యోగ భద్రత వంటి అనేక అనేక సమస్యల పరిష్కారానికి కృషి జరిగిందని అన్నారు. సంఘటిత సంఘటిత రంగాలలో పనిచేస్తున్న కార్మిక వర్గాలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై సంఘటిత పోరాటాలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఆయా కార్యక్రమాల్లో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవిబాబు, మందడపు రాణి, ఊట్ల కొండలరావు చెరుకు వెంకటేశ్వరరావు, తిరుమల పల్లి ప్రకాష్ రావు,సిపిఎం నాయకులు శీలం నరసింహారావు, మంద సైదులు, పడకంటి మురళి, రామ నరసయ్య రాధాకృష్ణ, యుటిఎఫ్ నాయకులు ఎస్కె ఇబ్రహీం, ఏ వినోద రావు ఈ వీరయ్య మీరాఖాన్, పి ఆర్ టి యు నాయకులు బ్రహ్మారెడ్డి, రంగారావు, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఆర్ఎస్ గడువు పొడిగింపు

**మధిర మే 1 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ఎల్ ఆర్ ఎస్ గడువును మే 3 వరకు పెంచిందని దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ అరిగెల సంపత్ కుమార్ కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లిళిళీ 2020 ప్లాట్ మరియు లేఅవుట్ కు సంబంధించి 25 రాయితీని మే 03 తేదీ వరకు పొడిగిస్తూ సర్క్యులర్ జారీ చేయడం జరిగిందన్నారు. మధిర పట్టణ ప్రజలందరూ ఈ యొక్క సదవకాశాన్ని వినియోగించుకోవాలని కమిషనర్ కోరారు.




## ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో మేడే వేడుకలు



**మధిర మే 1 ప్రభాతవార్త :**

మేడే ను పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ ఐఎన్టీయూసీఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ఆఫీసు నుండి అంబేద్కర్ సెంటర్ మెయిన్ రోడ్డు మీదగా మధిర మున్సిపాలిటీ బంజారా కాలనీ టీవీఎస్ షోరూం వద్ద గల కాంగ్రెస్ పార్టీ ఐఎన్టీయూసీ దిమ్మ వద్ద కు ర్యాలీగా వచ్చి పతాకావిష్కరణ నిర్వహించారు. నియోజకవర్గ ఐఎన్టియుసి అధ్యక్షులు కోరంపల్లిచంటి, మధిర పట్టణ అధ్యక్షులు ఎస్ కే బాజీ లు కలిసి ఐఎన్టీయూసీ జెండాని ఆవిష్కరించారు. ఈ యొక్క కార్యక్రమంలో మధిర మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, మిర్యాల వెంకటరమణ గుప్తా ,ధారా బాలరాజు,పాటిబండ్ల సత్యం బాబు,కర్నాటి రామారావు నిడమానూరివంశీ అనంతరాములు యన్నంకోటేశ్వరావు, సంపసాల రామకృష్ణ, ఎర్రగుంటరమేష్ సూర్యదేవర కోటేశ్వరరావు బొల్లేద్దు రాజేందర్, కోట నాగరాజు, గౌసుద్దీన్ మధిర పట్టణ ఎస్టీ సెల్ అధ్యక్షుడు సజ్జ ప్రసాద్ శంకర్ శెట్టి శ్రీకాంత్ తోటగోపి కోరంపల్లి లోకచరణ్ అశోక్, సయ్యద్ బాజీ తదితరులు పాల్గొన్నారు.

## ఇండోర్ స్టేడియం మధిరలో వేసవి క్రీడా శిక్షణ శిబిరం ప్రారంభం



**మధిర మే 1 ప్రభాతవార్త :**

విద్యార్థులు యువకులు క్రీడలలో మెలకువలను నేర్చుకుని మెరుగైన క్రీడాకారులుగా ఎదగాలని ఎంఈఓ వై.ప్రభాకర్, మున్సిపల్ కమిషనర్ అరిగెల సంపత్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలో ఉన్న ఇండోర్ స్టేడియంలో వేసవి క్రీడా శిక్షణ శిబిరం ను వారితో పాటు మండల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సురంశెట్టి కిషోర్, రమణగుప్త ప్రారంభించారు. ఈ కార్యక్రమ అధ్యక్షులు మధిర మండల విద్యాశాఖ అధికారి వై.ప్రభాకర్ మాట్లాడుతూ, క్రీడాకారులు వారిలో ఉన్న ప్రతిభను మెరుగుపరుచుకుని జిల్లా రాష్ట్ర జాతీయ స్థాయికి ఎదిగేందుకు గాను ప్రత్యేక శిక్షణ ను శిక్షకుల చే ఇప్పించేందుకు ఈ ప్రత్యేకమైన వేసవి శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈ మంచి అవకాశాన్ని క్రీడాకారులు విద్యార్థిని విద్యార్థులు ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మల్లాది వాసు కాంగ్రెస్ నాయకులు పాటిబండ్ల సత్యం బాబు,కర్నాటి రామారావు రెండవ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ బాజీ అడ్మినిస్ట్రేటర్ కమ్ ఇన్చార్జ్ చిన్ని శిదీ.. షటిల్ బ్యాట్మెంటన్ కోచ్ సునీల్ , కబడ్డీ కోచ్ ప్రవీణ్ కుమార్, మధిర సీనియర్ పిడి విజయభాస్కర్ పాల్గొన్నారు.

# ప్రతి మండలానికి ఒక ఇటుక తయారీ యూనిట్...

- పెండింగ్ రేషన్ కార్డులు దరఖాస్తులను వారంలోగా పరిష్కరించాలి...
- త్రాగునీటి సరఫరాలో సమస్యలను పరిష్కరించాలి...
- రాజీవ్ వికాసం దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయాలి..
- ప్రతి రైతు వ్యవసాయ భూమిలో ఫామ్ పాండ్ కచ్చితంగా ఏర్పాటు చేయాలి..
- నెలాఖరుకల్లా ఏకరూప దుస్తుల తయారీ పూర్తి చేయాలి..
- అధికారులతో వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.





**కొత్తగూడెం, మే 1 – ప్రభాతవార్త:**

రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. గురువారం ఐడిఓసి కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా వ్యాప్తంగా పురోగతిలో ఉన్న పలు కార్యక్రమాలు మరియు మే కార్యాచరణ పై జిల్లా వ్యాప్తంగా ఉన్న జిల్లా అధికారులు, తాసిల్దారులు, ఎంపీడీవోలు, ఏపిఎంలు, పంచాయతీ సెక్రటరీ లు మరియు సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా భూగర్భ జలాల అభివృద్ధి కోసం ప్రభుత్వ ప్రతి ప్రభుత్వ కార్యాలయాలు, అంగన్వాడి సెంటర్లు, ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాలు, ఆసుపత్రులు, రహదారుల వెంట ఇంకుడు గుంతల నిర్మాణం మరియు రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణాలు విస్తృతంగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వ్యవసాయ శాఖ అధికారులు జిల్లాలో బోరు ద్వారా వ్యవసాయం చేస్తున్న రైతుల జాబితాను తయారు చేయాలన్నారు. తద్వారా బోరు ద్వారా వ్యవసాయం చేసే ప్రతి రైతు వ్యవసాయ క్షేత్రంలో ఫామ్ పాండ్ నిర్మాణం కచ్చితంగా ఏర్పాటు చేసేలా అవగాహన కల్పించాలని అన్నారు. ఫామ్ పాండ్ నిర్మాణాల ద్వారా భూగర్భ జలాల అభివృద్ధితోపాటు చేపల పెంపకం ద్వారా రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చు అన్నారు. నిర్మించిన ప్రతి ఇంకుడు గుంతలు మరియు ఫామ్ పాండ్ వివరాలను జల్ సెం చెయ్ జెన్ భాగీ దారి పథకంలో భాగంగా ఆన్లైన్లో నమోదు చేయాలని ఆదేశించారు. గ్రామపంచాయతీ అధికారులు గ్రామాల్లో పట్టణాల్లో పారిశుద్ధ్య నిర్వహణపై ప్రజల్లో అవగాహన కార్యక్రమ నిర్వహించాలని ప్రతినెల మొదటి మరియు మూడవ శుక్రవారం డ్రై డే నిర్వహించాలన్నారు. వ్యర్థ నిర్వహణలో భాగంగా జిల్లాలో ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ యూనిట్లు ఇల్లందు, చుంచుపల్లి, అశ్వారావుపేట మరియు మణుగూరులో స్థాపనకు ప్రణాళికలను సిద్ధం చేయాలన్నారు. జిల్లాలో త్రాగునీటి సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. త్రాగునీటి సరఫరా లో తలెత్తే సమస్యలను త్వరితగతను పూర్తి చేయాలని, త్రాగునీటి సరఫరా ఇబ్బందులు తలెత్తినప్పుడు ప్రత్యామ్నాయ ఏర్పాట్ల ద్వారా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా త్రాగునీరు సరఫరా చేపట్టాలని ఆదేశించారు.

202526 ఆర్థిక సంవత్సరం ఉపాధి హామీ పథకం లక్ష్యాలను సాధించాలని అధికారులను ఆదేశించారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా వంద రోజుల పని దినాలు పూర్తి చేయాలన్నారు. జిల్లాలో పడుతున్న ఫామ్ పౌండ్స్, రోడ్డు ఫార్మేషన్, ట్రంచ్ వర్కులు పూర్తి చేయాలన్నారు. వ్యవసాయ భూముల్లో ఫామ్ పౌండ్స్ ఉచితంగా ఉపాధి హామీ పథకం ద్వారా నిర్మిస్తున్నామని రైతులకు అవగాహన కల్పించాలన్నారు. మే చివరి నాటికి ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు అందరికీ ఏకరూప దుస్తులకు తయారీ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. 202526 వన మహోత్సవంలో భాగంగా విస్తృతంగా మొక్కలు నాటేందుకు పెద్ద ఎత్తున ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. వనమహోత్సవాలలో భాగంగా చింత, రాగి, సుబాబులు, వెలగా, సిస్సు మరియు ఔషధ మొక్కలైన ఇప్ప, కరక్కాయ, తులసి, మొక్కలను నాటాలని కలెక్టర్ సూచించారు. పాఠశాలల్లో సీడ్ బ్యాంకు ఏర్పాటుచేసి విద్యార్థుల విత్తనాలు సేకరించే విధంగా వారికి అవగాహన కల్పించాలన్నారు.

రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా ఆయా కార్పొరేషన్లలో వచ్చిన దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయాలన్నారు. పరిశీలించిన పూర్తి చేసి అర్హుల జాబితా సిద్ధం చేయాలన్నారు. జిల్లావ్యాప్తంగా పెండింగ్లో ఉన్న రేషన్ కార్డు దరఖాస్తులను వారంలోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో పెండింగ్లో ఉన్న ఎన్నికల దరఖాస్తులు ఫామ్ 6,7 మరియు 8 లను పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుల పరిశీలన పారదర్శకంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. పేదలలో బహు పేద లకు లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకోవాలన్నారు. జాబితాలో పేరు రానటువంటి పేదవారు ఉన్నట్లయితే వారిని కూడా జాబితాలో పొందుపరచాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మీ, సిపిఓ సంజీవరావు, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, వెనుకబడిన తరగతుల అభివృద్ధి అనసూయ, బీసీ సంక్షేమ శాఖ అధికారి ఇందిర, భూగర్భ జల అభివృద్ధి శాఖ ఎ డి రమేష్, మిషన్ భగీరథ ఈ ఈ లు తిరుమలేష్, నళిని మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# పదో తరగతి ఫలితాలలో ప్రగతి ప్రభంజనం

**సారపాక, మే1, ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన పదవ తరగతి ఫలితాలలో సారపాక కు చెందిన సాని కొమ్ము బ్రహ్మారెడ్డి సారధ్యంలోని ప్రగతి విద్యానికేతన్ ప్రభంజనం సృష్టించింది . రాష్ట్రస్థాయి మార్కులతో పాఠశాలకు చెందిన తూము శ్రేయన్ 591/600 సాధించారు. అంతేకాకుండా నూటికి నూరు శాతం మంది విద్యార్థులు విజయం సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ సానికొమ్ము బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ. ఈ ఫలితాలలో పినపాక నియోజకవర్గం భద్రాచలం నియోజకవర్గం లోని అన్ని మండలాల పరిధిలో పదవ తరగతి ఫలితాలలో బూర్గంపహాడ్ మండలంలోని సారపాక ప్రగతి విద్యానికేతన్ ఎప్పటిలాగానే విజయపరంపర కొనసాగించింది కొనసాగిస్తూనే ఉంటుందని ఈరోజు ఫలితాలు నిరూపించాయని తెలియజేశారు. అదేవిధంగా తాలూరి హిమకీర్తన 561, కాసర్ల గేయవర్ధిని 557, పూజల హర్షిత 533, జక్కా కావ్య528, ఐత రాజు విష్ణువర్ధన్ 500 మార్కులు అంతేకాకుండా నూటికి నూరు శాతం 21/21 విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని ఈ విజయంలో కీలక పాత్ర వహించిన ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు సహకరించిన తల్లిదండ్రులకు ప్రోత్సహించిన శ్రేయోభిలాషులకు శుభాభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



# ఇంటర్ లో స్టేట్ 4వ ర్యాంక్ సాధించిన జశ్వి..

## -ఆర్థిక ప్రోత్సహం అందించిన ఎమ్మెల్యేదంపతులు

**సత్తుపల్లి మే 1 ప్రభాత వార్త :**




సత్తుపల్లి మండలం కిష్టారం గ్రామానికి చెందిన నేరేటి సుధాకర్, లక్ష్మి దంపతుల కుమార్తె"జశ్వి కు ఇంటర్ ద్వితీయ సంవత్సర పరీక్షల్లో 993 /1000మార్కులు సాధించి, తెలంగాణ రాష్ట్ర స్టేట్ 4వ ర్యాంక్ సాధించి గ్రామ పేరు నిలబెట్టింది. సత్తుపల్లి నియోజకవర్గం కు పేరు తీసుకు వచ్చిన సందర్భంగా జశ్వి ను ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ గురువారం విద్యార్థిని సన్మానించి, ఆర్థిక ప్రోత్సహం అందించి తల్లిదండ్రులను అభినందించారు.

# చాతకొండ 6 వ బెటాలియన్ క్యాంపును సందర్శించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**కొత్తగూడెం, మే 1 – ప్రభాతవార్త:**







స్థానిక లక్ష్మీదేవిపల్లి మండలం చాతకొండ 6 వ బెటాలియన్ ను గురువారం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సందర్శించారు. ఈ సందర్శన లో భాగంగా కలెక్టర్ నూతనంగా శిక్షణ పొందిన ఎస్ డి ఆర్ ఎఫ్ ( స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ ) 100 మంది సభ్యులతో కూడిన బృందంతో ముచ్చటించి ఆపదల సమయంలో వారు చేపట్టే చర్యలను మరియు వారి వద్ద ఉన్న పరికరాలను పరిశీలించి వాటిని ఏ విధంగా ఉపయోగించాలో అడిగి తెలుసుకున్నారు. అనంతరం బెటాలియన్‌లో నూతనంగా నిర్మించిన ఓపెన్ జిమ్‌ను పరిశీలించి తగు సూచనలు చేశారు. బెటాలియన్లు నూతనంగా ఏర్పాటు చేసిన మట్టితో ఇటుకల తయారు (సిఎస్ఈబీ) యంత్రములు పరిశీలి ంచి, ప్రయోగాత్మకంగా మట్టి ఇటుకలతో రోడ్డు తయారీ చేపట్టడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. బెటాలియన్ అభివృద్ధి పనుల గురించి బెటాలియన్ అసిస్టెంట్ కమాండర్ అబ్దుల్ రషీద్ మరియు బెటాలియన్ ఉన్నత అధికారులతో కలెక్టర్ చర్చించి పలు సూచనలు చేశారు.





# శ్రీసాయినాధుని దేవాలయ నూతన కమిటీ ప్రమాణస్వీకారం

## -హాజరైన తాజా, మాజీ ఎమ్మెల్యే డా.తెల్లం, పొదెం

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**

భద్రాచలం పట్టణం ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద గల శ్రీ షిరిడి సాయిబాబా ఆలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం అత్యంత వైభవంగా జరిగింది. ఈ ప్రమాణస్వీకారోత్స వానికి భద్రాచలం ఎమ్మెల్యే డా. తెల్లం వెంకట్రావు, రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మరియు మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య సమక్షంలో అధ్యక్షులుగా కొమనాపల్లి ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శిగా అబ్బినేని శ్రీనివాసరావు, కోశాధికారిగా గొర్ల వెంకటేశ్వరరావులను, ఆలయ గౌరవ అధ్యక్షులు కురిచేటి శ్రీనివాసరావు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు, భద్రాచలంలోని పట్టణ ప్రముఖులు, కాంగ్రెస్ పార్టీ మరియు ఇతర పార్టీల ముఖ్యులు, మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# నీట్ అభ్యర్థులు సకాలంలో పరీక్షా కేంద్రానికి చేరుకోవాలి

-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
-మే 4న మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పరీక్ష నిర్వహణ
-నీట్ యు.జి. ప్రవేశ పరీక్ష నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి
-2739 మంది అభ్యర్థులకు 6 పరీక్షా కేంద్రాలు సిద్ధం
-నీట్ యు.జి. ప్రవేశ పరీక్ష నిర్వహణపై సంబంధిత అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం, మే 01, ప్రభాత వార్త :**

వైద్య కళాశాలల్లో ప్రవేశాల నిమిత్తం మే 4న జరిగే నీట్ యు.జి. ప్రవేశ పరీక్ష కేంద్రాలకు అభ్యర్థులు సకాలంలో చేరుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్, కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి నీట్ యు.జి. ప్రవేశ పరీక్ష నిర్వహణపై సంబంధిత అధికారులతో టెలీ కాన్ఫ రెన్స్ ద్వారా సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లా పరిధిలో మే 4న మధ్యాహ్నం 2.00 గంటల నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు జరిగే నీట్ యు.జి. ప్రవేశ పరీక్ష రాసే 2739 మంది విద్యార్థుల కోసం 6 పరీక్షా కేంద్రాల్లో ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలనీ, పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు అవసరమైన అన్ని రకాల వసతులు కల్పించాలని అధికారులకు సూచించారు.పరీక్షకు ఒక రోజు ముందే పరీక్ష కేంద్రాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, ఎక్కడ ఎటువంటి మాల్ ప్రాక్టీస్ నమోదు కాకుండా జాగ్రత్తలు వహించాలని, సీసీటీవీ మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేసి పరీక్షను క్షుణ్ణంగా పర్యవేక్షించాలని అన్నారు.మే 4న ఉదయం 11.00 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 నిమిషాల వరకు విద్యార్థులను పరీక్ష కేంద్రాల్లోకి అనుమతి ఇస్తామని, మధ్యాహ్నం 1.30 నిమిషాలకు గేట్ మూసి వేయడం జరుగుతుందని, అభ్యర్థులంతా తప్పనిసరిగా మధ్యాహ్నం 1.30 లోపే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. అభ్యర్థులు అడ్మిట్ కార్డ్ ప్రింట్ అవుట్ తీసుకొని పరీక్ష కేంద్రాలకు రావాలని, అడ్మిట్ కార్డు లేకుండా పరీక్ష కేంద్రంలోకి అనుమతించరని, పరీక్ష హాల్ ఇన్విజిలేటర్ ఒక కాపీ అడ్మిట్ కార్డ్ కలెక్ట్ చేసుకుంటారని, అభ్యర్థులు రెండు కాపీలు తీసుకుని రావాలని కలెక్టర్ తెలిపారు. అభ్యర్థులు హెచ్‌టీటీపీఎస్://నీట్.ఎన్‌టీఏ.ఎన్ఐసీఇన్ పోర్టల్ నుంచి నీట్ ప్రవేశ పరీక్ష అడ్మిట్ కార్డ్ లను డౌన్ లోడ్ చేసుకోవాలని, అభ్యర్థులు ముందుగానే అడ్మిట్ కార్డ్ డౌన్లోడ్ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. అభ్యర్థులు అడ్మిట్ కార్డు, 2 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు, పోస్ట్ కార్డు సైజు ఫోటో, ఫోటోతో కూడిన ఒరిజినల్ గుర్తింపు కార్డు (ఆధార్ కార్డ్, పాన్ కార్డ్, రేషన్ కార్డ్, డ్రైవింగ్ లైసెన్స్, పాస్పోర్ట్...) తప్పనిసరిగా తీసుకొని రావాలని కలెక్టర్ తెలిపారు. పరీక్ష కేంద్రంలోకి సెల్ ఫోన్, ట్యాబ్లెట్, బ్లూటూత్, స్మార్ట్ వాచ్, ఇయర్ ఫోన్, ఇతర ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ అనుమతి లేదని, షూస్, బెల్ట్, ఆభరణాలు ధరించవద్దని, హాఫ్ హ్యాండ్స్ షర్ట్స్ వేసుకొని రావాలని, మధ్యాహ్నం 1.30 గంటలకు పరీక్ష కేంద్రం గేట్ మూసివేస్తామని, గేటు మూసిన తర్వాత ఎవ్వరిని లోపలికి అనుమతించమని, అభ్యర్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని కలెక్టర్ సూచించారు.ఈ టెలికాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, నీట్ పరీక్ష జిల్లా నోడల్ అధికారి నరేంద్ర, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## ప్రపంచ తెలుగు సాహితీ సంబరాలకు ఐలయ్యకు ఆహ్వానం

**ఖమ్మం రూరల్, ప్రభాతవార్త :**



ప్రపంచ తెలుగు సాహితీ సంబరాలకు రూరల్ మండల పరిధిలోని మంగళ గూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు కవి రచయిత పంజాల ఐలయ్యకు ఆహ్వానం అందింది. ఈ నెల 10, 11 తేదీలలో ఏలూరులో జరిగే ప్రపంచ తెలుగు సాహితీ సంబరాలకు శ్రీ శ్రీ కళావేదిక పట్టాభిషేక మహోత్సవానికి ఆహ్వానం అందించారు . ప్రపంచ కవితోత్సవం, సాహిత్య సదస్సుల లో ఐలయ్య పాల్గొననున్నారు. ఈ ఆహ్వానం పట్ల పుర ప్రముఖులు, ఉపాధ్యాయులు కవులు, రచయితలు హర్షం వ్యక్తం చేశారు.

## టెన్త్ ఫలితాల్లో సత్తా చాటిన ఖమ్మం త్రివేణి

**ఖమ్మం విద్యా విభాగం మే 1, ప్రభాత వార్త:**



టిఎస్ ఎస్ఎస్సి 25 ఫలితాలలో ఖమ్మం త్రివేణి విద్యార్థులు టాప్ మార్కులు సాధించి తమ ప్రతిభను చాటారు. ఈ సందర్భంగా త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ ఖమ్మం త్రివేణి స్కూల్లో తమ విద్యార్థులు ఎస్ఎస్సి లో 600 మార్కులకు గాను 587 మార్కులు సాధించి యు వి ప్రణవి టాప్ ప్లేస్ లో నిలిచారని అలాగే వరుసగా ఎస్.కె యాష్మీన్ 586, కే 584, పూజిత లక్ష్మి 582, జే లోహిత శ్రీ 581, మార్కులు సాధించి టాప్ ప్లేస్ లో నిలిచారని తెలిపారు. అలాగే 570 కి పైగా 9 మంది విద్యార్థులు 560 కి పైగా 20 మంది విద్యార్థులు 550 కి పైగా 38 మంది విద్యార్థులు 500 మందికి పైగా 140 మంది విద్యార్థులు ప్రతి ఇద్దరి విద్యార్థులలో ఒక విద్యార్థి 500 పైగా మార్కులు సాధించారని తెలియజేశారు. కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గతంలో గ్రేడుల విధానంలో నైనా నేడు మార్కుల గ్రేడుల విధానంలోనైనా త్రివేణికి తిరుగులేదని తెలిపారు. ఇన్ని విజయాలకు కారణం మారే తరానికి మారే విద్యా విధానాలకు అనుగుణంగాను నేటి పోటీ ప్రపంచాన్ని దృష్టిలో పెట్టుకొని విద్యా ప్రణాళికలను రూపొందించి తదనగుణంగా విద్యను అందిస్తున్నామని తెలిపారు. అలాగే తమ విద్యాసంస్థలో అనుభవం అంకితభావం కల బోధనా సిబ్బంది ఉండటం వలన ఈ సంచలన విజయాలు సాధించడం సాధ్యమైందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాజేంద్ర ప్రసాద్ , పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా అశోక్ క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## చెల్లని చేక్కు కేసులో 6 నెలలు జైలు శి క్ష

**ఖమ్మం లీగల్, ప్రభాతవార్త**

ఖమ్మం పట్టణం శాంతి నగర్ కు చెందిన దోడ్డా రామారావు 45 కి చెల్లని చెక్కు కేసులో 6 నెలలు జైలు శిక్ష తోపాటు పిర్యాదికి తొమ్మిదిలక్షల రూపాయలు నష్టపరిహారం క్రింద చెల్లించాలని ఖమ్మం ఒకటవ అదనపు ప్రధమ శ్రేణి కోర్టు న్యాయాది కారి బెక్కమ్ రజని గురువారం తీర్పు చెప్పారు. కేసు వివరాలు ఖమ్మం పట్టణం బుర్హాన్ పురం ప్రాంతానికి చెందిన పిర్యాది బొందిలి కెసర సింగ్ వద్ద నిందితుడు తన అత్యవసర అవసరాల నిమిత్తం 22 ఏప్రియల్ 2020 నాడు తొమ్మిది లక్షల రూపాయలు అప్పుగా తీసుకొని అదె రోజు ప్రాంసరి నోటు వ్రాయించి ఇచ్చినాడు పిర్యాది తన ఋణం తిరిగి చెల్లించమని ఒత్తిడి చేయగా 6 నవంబర్ 2021 నాడు తొమ్మిది లక్షల రూపాయలకు చెక్కు జారి చేసినాడు పిర్యాది తన బ్యాంక్ ఖాతాలో జమ చేయగా నిందితుని ఖాతాలో సరిపడ నగదు లేనందున తిరస్కరణకు గురి అయినది పిర్యాది తన న్యాయవాది ద్వారా లీగల్ నోటీస్ జారి చేసి కోర్టులో ప్రేవేటు కేసు దాఖలు చేసినారు. కేసును విచారించిన న్యాయది కారి నేరం బుజువుకావడంతో పై విధంగా శిక్ష విదిస్తు తీర్పు చెప్పారు.

## కార్మికుల హక్కుల కోసం పోరాడాలి

-టి యు సి ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామయ్య

**ఖమ్మం కార్పొరేషన్ మే 1 ప్రభాత వా ర్త**


చికాగో అమరవీరుల స్ఫూర్తితో 139 మే డే ను కార్మిక హక్కుల కోసం రాబోయే కాలంలో ఉద్యమాలు నిర్వహించాలని 139 మే డే ను పని గంటల పెంపుదలను కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ తిట్టుకొట్టాలని లివింగ్ వేతనాల సాధనకై కనీస పెన్షన్కై పోరాడాలని తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్ యూనియన్ గిగిది। (అనుబంధం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి రామయ్య, టి యు సి ఐ నగర అధ్యక్షులు ములకలపల్లి లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. మేడే సందర్భంగా యూనియన్ జెండాను మున్సిపల్ కార్యాలయం ముందు యూనియన్ అధ్యక్షులు దున్న గురవయ్య ఎగరవేశారు, ఈ సందర్భంగా జి.రామయ్య ములకలపల్లి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. అసంఘటిత కార్మిక వర్గానికి ఎలాంటి సోషల్ సెక్యూరిటీ లేదని సంక్షేమ రాజ్యంలో సామాజిక భద్రత కల్పించడంలో ప్రభుత్వాలు ఘోరంగా విఫలమైన అని వారి విమర్శించారు ఒకపక్క కార్పొరేట్లకు రాయితీ ప్రకటిస్తూ కార్మికులకు వేతనాలు పెంచే విషయంలో పాలకులు నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికుల రెగ్యులరైజేషన్ చేయాలని వారు డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో మూడు లక్షల మంది కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయడంలో తెలంగాణ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని మేడే అమరవీరులు కార్మికుల యొక్క శ్రమకు తగ్గ ప్రతిఫలం కావాలని దోపిడీని అరికట్టాలని పోరాడితే ఇప్పుడున్న పాలకులు ఆ కార్మికుల చట్టాలను మారుస్తూ కార్పొరేట్లకు అనుకూలంగా చేస్తున్నారని వారు ఆరోపించారు. మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సంఘటిత అసంఘటిత కార్మిక వర్గం పోరాడాలని పిలుపునిచ్చారు. దీనికంటే ముందు రామ నర్సరీ విజ్ఞాన కేంద్రం నుంచి ప్రదర్శనగా మున్సిపల్ ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించారు, ఈ కార్యక్రమాలు మున్సిపల్ వర్కర్ యూనియన్ నాయకులు కిన్నెర నారాయణ, బాబు, ధర్మయ్య, కాంతయ్య, ఉప్పిరెడ్డి యాదమ్మ గడ్డం వెంకన్న, రాధమ్మ, రఘు, నాగరాజు, నరసయ్య, అనిల్, సిపిఐ (ఎంఎల్ మాస్ లైన్) ఖమ్మం డివిజన్ కార్యదర్శి ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.




## టిడిపి జిల్లా నియోజకవర్గాల పరిశీలకుల నియామకం

**ఖమ్మం కార్పొరేషన్ మే 1 ప్రభాత వా ర్త :**

తెలంగాణ రాష్ట్ర పార్టీ కార్యాలయం ఆదేశాల మేరకు తెలుగుదేశంపార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా గ్రామ,వార్డు, మండల,పట్టణ,డివిజన్ కమిటీల ఏర్పాటుకు కింద తెలిపిన విధంగా అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా పరిశీలకులను నియమించడం జరిగింది. పరిశీలకులు ఈనెల 5లోపు సంబంధిత నియోజకవర్గాలలో సమావేశాలు ఏర్పాటు చేసి కమిటీల పేర్ల ప్రతిపాదించాలని కోరడమైనది. ఖమ్మం జిల్లా అసెంబ్లీ నియోజకవర్గంల వారిగా పరిశీలకుని పేరు ప్రకటించారు వైరా నియోజకవర్గనికి వాసిరెడ్డి రామనాథం, ఖమ్మం కాపా కృష్ణమోహన్, అశ్వరావుపేట చెరుకూరి చలపతిరావు, మధిర గుత్తా సీతయ్య, సత్తుపల్లి కేతినేని హరీష్ చం ద్రకొత్తగూడెం కాట్రం స్వామి, పాలేరు మల్లంపాటి అప్పారావు, లను నియమించడం జరిగింది.



## టెన్త్ ఫలితాలలో రెజొనెన్స్ ఇన్ఫో ప్రభంజనం

**ఖమ్మం విద్యా విభాగం మే 1, ప్రభాత వార్త :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఫలితాలలో వీ.డి.వోస్ కాలనీ లోని రెజొనెన్స్ ఇన్ఫో స్కూల్ విద్యార్థులు అద్భుత ఫలితాలను సాధించి మార్కుల ప్రభంజనాన్ని సృష్టించారని రెజొనెన్స్ విద్యాసంస్థల డైరెక్టర్స్ నీలిమ, ఆర్.వి. నాగేంద్రకుమార్ కె. శ్రీధర్రావు తెలిపారు.తమ పాఠశాల విద్యార్థులు సాధించిన మార్కులు జి.జ్ఞాన దీప్తి 578, జి. జస్విత 578, సి. హెచ్. వెంకట సాయి + శబరి 571, డి. రుత్విక 563, బి. ఉదయశ్రీ 562, ఆయేషా 561, ఠాగూర్ 561, లోకేష్ 560, వినీష్ 558,సాయితేజ 554, మోక్ష 554, అక్షిత్ చౌదరి 553, శ్రీవల్లి 551, సాద్వితేజ 548, రమ్య 548, మీర్జా 546, ఎ. చైతన్య 543, కె.తాప్సి + ప్రియ 534, జి. నరేష్ 533, పి. పృధ్వి 533, వి. సాత్విక్ 531 సాధించారు. అదే విధంగా ప్రతి ఇద్దరి లో ఒక + విద్యార్థికి 500 మార్కులుతో 100 శాతం ఫలితాలు సాధించారు. ప్రతి సబ్జెక్ట్ లోను 100 కు 100 మార్కులు సాధించారని పేర్కొన్నారు . ఇటువంటి అద్భుత ఫలితాలను సాధించిన విద్యార్థులను అధ్యాపక బృందాన్ని పాఠశాల డైరెక్టర్స్ ప్రిన్సిపాల్ అభినందించారు.



# నాగెల్లికి ఘన సన్మానం

మణుగూరు, ప్రభాతవార్త, మే 01 :



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు నాగెల్లి వెంకటేశ్వర్లును గురువారం హైదరాబాద్‌లో మేడే సందర్భంగా ఆ యూనియన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షురాలు, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తన క్యాంప్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి, కాపు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని నరేంద్రమోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం

మణుగూరు, ప్రభాతవార్త, మే01 :



మణుగూరు పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ నందు బీజేపీ ఆధ్వర్యంలో గురువారం దేశ ప్రధాన మంత్రి నరేంద్రమోడీ చిత్ర పటానికి పాలాబిషేకం నిర్వహించారు. దేశ వ్యాప్తంగా జన గణన,కుల గణన చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం పట్ల హర్షం వక్తం చేస్తూ బీజేపీ నాయకులు పాలభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జంపన సీతారామరాజు, పున్నం భిక్షపతి, బోగే చందర్‌రావు, ఈసాల వెంకటేశ్వర్లు, దుర్గారావు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందజేయాలి

**- ప్రభుత్వానికి మంచిపేరు తీసుకురావాలి**

**- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

మణుగూరు, ప్రభాతవార్త, మే 01 :



ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందజేయాలని, ప్రభుత్వానికి మంచిపేరు తీసుకురావాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన గురువారం మణుగూరు ప్రభుత్వ ఏరియాఆస్పత్రిలో నూతనంగా ఏర్పాటుచేసిన సెమీ ఆటోమేటిక్ ఎనలైజర్ బయోకెమికల్ మిషన్, నూతన ఫ్రిజ్‌ను ప్రారంభించి మాట్లాడారు. పినపాక ఏజెన్సీ లో ప్రజలకు మెరుగైన వైద్యసేవలందించేందుకు అన్ని ఆస్పత్రులకు అవసరమైన సదుపాయాలను కల్పించడం జరుగుతుందన్నారు. ఆస్పత్రుల్లో వైద్యులు పేషెంట్లకు మెరుగైన వైద్యసేవలు అందజేయాలన్నారు. ఇప్పటికే మణుగూరు ప్రభుత్వ ఏరియాఆస్పత్రిలో కొత్తగా వైద్యులను నియమించడం జరిగిందన్నారు. అనంతరం ఆస్పత్రిలో శానిటేషన్ కార్మికులకు మేడే సందర్భంగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సిబ్బంది డాక్టర్ సునీల్, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, పట్టణ అధ్యక్షులు శివసైదులు, వైద్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బానిస బతుకులకు చరమగీతం

**-సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.అయోధ్యచారి**

**-మణుగూరులో ఘనంగా మేడే ఉత్సవాలు**

మణుగూరు, ప్రభాతవార్త, మే 01 :




ప్రతి ఒక్క కార్మికుడు హక్కుల సాధనకు ముందుకునడవాలని, బానిస బతుకులకు చరమగీతం పాడిన రోజే మేడే అని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.అయోధ్యచారి అన్నారు. ఆయన గురువారం మేడే ఉత్సవాల్లో భాగంగా మండలంలో పలు చోట్ల మేడే జెండాలు ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వాన్ని అడ్డుకోవాలని లేకుండా కార్మికుల హక్కులకు మనుగడ ఉండదన్నారు. రానున్న రోజుల్లో కేంద్ర ప్రభుత్వానికి కార్మికులు తగిన గుణపాఠం చెప్పాలని పిలుపు ఇచ్చారు. కార్మికుల హక్కుల సాధనకు పోరాటాలు, ప్రాణ త్యాగాలు చేసి అమరవీరులను మరిచి పోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో మున్నా లక్ష్మీకుమారి, సరెడ్డి పుల్లారెడ్డి, జంగం మోహన్‌రావు, దుర్గ్యాల సుధాకర్, సర్వర్, వై. రాంగోపాల్, భిక్షం, జీవీ, సీతారాములు, రమేష్, సర్వర్, సతీష్, వీరయ్య, నాయుడు, వీరమల్లు, లింగస్వామి, రామారావు, రాజబాబు, నరేస్, కృష్ణ, సంపత్, సమ్మక్క, నిర్మల, ఉమర్, వెంకన్న, మల్లేష్, కోటి, సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, పాపయ్య, రాంనర్సయ్య, నాగరాజు, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

**- ఘనంగా మేడే ఉత్సవాలు...**

మణుగూరు మండలంలో మేడే ఉత్సవాలు గురువారం ఘనంగా నిర్వహించారు. మండలంలో పలు చోట్ల సీపీఐ, సీపీఎం, న్యూడెమోక్రసీ, ఏఐటీయూసీ, సీఐటీయూ, టీబీజీకేఎస్, ఐఎన్‌టీయూసీ, హెచ్ఎంఎస్, ఐఎఫ్‌టీయూ తదితర యూనియన్ల మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయా పార్టీల, యూనియన్ల కార్యాలయాల వద్ద మేడే జెండాలు ఎగురవేసి మేడే శుభాకాంక్షలు తెలిపారు. మణుగూరు ఏరియాతో పాటు బీటీపీఎస్ నందు పలు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా పార్టీల, అనుబంధ యూనియన్ల నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# లీగల్ అవేర్నేస్ పోగ్రామ్

మణుగూరు, ప్రభాతవార్త, మే01 :

మణుగూరు కోర్టు ఆవరణంలో గురువారం లీగల్ అవేర్నేస్ పోగ్రామ్ నిర్వహించారు. ఈ సదస్సులో మేజిస్ట్రేట్ కె.సూరిరెడ్డి పాల్గొని కార్మికుల గురించి చట్టపరమైన అవగాహన కల్పించారు. హక్కులను వారి రక్షణలను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు కోర్టు బార్ అధ్యక్షులు బద్దం శ్రీనివాసరెడ్డి, అంకం సర్వేశ్వరరావు, పోశం భాస్కర్‌రావు, పద్మావతి, కందిమల్ల నర్సింహారావు, చిర్రా సరస్వతి, అన్వేష్, రమేష్, రాము, వాసవి, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






# ఘనంగా మేడే దినోత్సవం

అశ్వాపురం, ప్రభాతవార్త, మే 01:



మండలం లోని మొండికుంట గ్రామంలో మేడే139వ వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కమటం వెంకటేశ్వరరావు పాల్గొని ప్రసంగించారు. మేడే స్ఫూర్తితో హక్కులు నిలబెట్టుకోవడం కోసం అదనపు సౌకర్యాల కోసం మరింత ఉధృతంగా ఐక్య పోరాటాలు చేయడమే మన ముందున్న కర్తవ్యం అని ఒక కార్మిక వర్గ పార్టీగా సిపిఐ పార్టీ కార్మిక హక్కుల కోసం నిలబడుతుందన్నారు. భారతదేశ కార్మికులు రానున్న కాలంలో క్లిష్ట పరిస్థితులు ఎదుర్కోబోతున్నారని భారత రాజ్యాంగం కల్పిస్తున్న ప్రాథమిక హక్కులు ప్రజాస్వామ్యం లౌకికతత్వం స్ఫూర్తి దెబ్బతిస్తుంది అన్నారు. ప్రధానంగా రాజ్యాంగం కల్పించిన జీవించే హక్కు పని హక్కు సమిష్టి తత్వం నీరుగారుస్తుందని, మత,సామరస్యాన్ని దెబ్బతీసి కార్మిక వర్గంలో చీలికలు తీసుకువచ్చి పెట్టుబడిదారులకు ప్రయోజనం కలిగిస్తుందని ఈ నేపథ్యంలో మేడే సందర్భంగా పలు అంశాలను పరిశీలించాలని అన్నారు. మేడే అంటే అందరికీ గుర్తుకొచ్చేది ఎనిమిది గంటల పని దినాలకోసం కోసం జరిగిన పోరాటం ఆనాడు 1886 మే 1 నుండి 4వ తేదీ వరకు చికాగో నాగరాన ఎనిమిది గంటల పని కోసం కార్మికులు పోరాడుతుంటే పోలీసు కాల్పులు బాంబు దాడులు నాయకుల ఉరితీతలతో ఏరిపెక్కిన ఎర్రజెండా విశ్వవ్యాప్తంగా ప్రతిఘటన పోరాటలు తీవ్రం చేసి ఆనాడు ఎనిమిది గంటల పని దినాలను సాధించుకుంది. కార్మికవర్గం రైతాంగం మేడే స్ఫూర్తితో పోరాటాలకు సిద్ధం కావాలని కమటం వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు కొల్లు ఆశ, సర్వకృష్ణ, చుంచు ఇరాలు, దండి నగేష్, తిప్పారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కళ్యాణ్, నాగులు మీరా, కొమరయ్య, శ్రీను, రాము, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# జీతాన్ని విరాళంగా అందించిన సూరెడ్డి సంజనా రెడ్డి

పినపాక ప్రభాతవార్త, మే 01:



మండల పరిధిలోని ఇ బయ్యారం గ్రామానికి చెందిన సూరెడ్డి సుజాత, తిరుపతి రెడ్డి (బుల్లి రెడ్డి) ల కుమార్తె సంజనారెడ్డి ఉన్నత ఉద్యోగం సాధించడంతో తన మొదటి జీతం 1,55,652 రూపాయలను గ్రామం లోని సాయిబాబా ఆలయ అభివృద్ధికి విరాళంగా అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు ఉద్యోగి తల్లితండ్రులైనా సూరెడ్డి తిరుపతి రెడ్డి దంపతులను అభినందిస్తూ వారిని శాలువాతో సత్కరించారు. గ్రామనికి చెందిన విద్యార్థిని కస్టపడి చదివి ఉన్నత ఉద్యోగం సాధించడం పట్ల పలువురు ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కొండ తిరుపతిరెడ్డి, మాలపాటి రామిరెడ్డి, శిరసాని రాంబాబు, ఆలయ పూజారి అంబడిపూడి ప్రసాద్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# మే డే స్ఫూర్తితో కార్మిక వర్గ పోరాటాలను బలోపేతం చేద్దాం : కొమరం శాంతయ్య

**గుండాల, మే 1 ప్రభాతవార్త :**




టియుసిఐ గుండాల ఏరియా కమిటీ ఆధ్వర్యంలో గురువారం మే డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మేడే సందర్భంగా సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) కార్యాలయం వద్ద టియుసిఐ జెండాను ఆ సంఘం గుండాల ఏరియా కమిటీ కార్యదర్శి కొమరం శాంతయ్య గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో టి యు సి ఐ ఏరియా కమిటీ కార్యదర్శి కొమరం శాంతయ్య, సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) జిల్లా నాయకులు ఈసం శంకర్, వాంకుడోత్ అజయ్ లు మాట్లాడుతూ కార్మికులు చికాగో నగరంలో 1986 మే 1న పాలకవర్గాల దమన కాండలో తమ రక్తాన్ని చిందించి, ఉరికొయ్యాలని సైతం లెక్కచేయకుండా పోరాడిన పోరాట ఫలితంగా ఎనిమిది గంటల పని దినాన్ని ప్రపంచమంతా ఆమోదించిందని వారన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కార్మిక హక్కుల్ని కాలరాస్తుందని, కార్మిక వర్గం పోరాడి సాధించిన 44 కార్మిక చట్టాలలో 15 చట్టాలను ప్రభుత్వం అడ్రస్ లేకుండా చేస్తూ ,మిగతా 29 చట్టాలను నాలుగు లేబర్ కోడులను ఆమోదించి అమలు చేయడం వల్ల కార్మికులు కట్టు బానిసలుగా మారబోతున్నారని అన్నారు. నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యాంత్రీకరణ పేరుతో ఎనిమిది గంటల పనిని పెంచుతూ 12 గంటలు పనిచేయిస్తూ కార్మికుల రక్తాన్ని మరింత పీల్చి పిప్పి చేస్తున్నారని వారన్నారు. భారత రాజ్యాంగం, కోర్టుల గురించి గొప్పలు వల్లించే పాలకులు సమాన పనికి సమాన వేతనం అనే సుప్రీంకోర్టు తీర్పుని ఎందుకు అమలు చేయడం లేదో సమాధానం చెప్పాలని వారు ప్రశ్నించారు. శ్రామిక వర్గం జీవించడానికి సరిపడే వేతనాలు ఇచ్చేంతవరకు కార్మిక లోకం పోరాడాలని వారు పిలుపునిచ్చారు. భారత ప్రభుత్వం కార్పోరేట్లకు లక్షల కోట్ల రూపాయలు రాయితీలు ఇస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను అప్పగించడం హేయమైన చర్యగా వారు పేర్కొన్నారు. కార్మిక లోకం కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ ,కార్మికుల రెగ్యులరైజేషన్ ,సమాన పనికి సమాన వేతనం, ప్రభుత్వ ఉద్యోగ భద్రతకై జీవించడానికి సరిపడే వేతనాలు ,పెన్షన్ పెంపు, కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ అమలు నిలుపుదల కోసం 139వ మే డే స్ఫూర్తితో పోరాటాలను ఉద్ధృతం చేయాలని వారు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టి యు సి ఐ ఏరియా కమిటీ నాయకులు. మొక్క నరి, కోడూరి జగన్, మాచర్ల కోటి సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ నాయకులు పూనెం మంగయ్య, తెల్లం రాజు , పూనెం లక్ష్మయ్య ,ఈసం కృష్ణ , పూకే శ్రావణ్, ధరావత్ వాగ్య, కల్తి వెంకన్న, సనప కిషెంధర్, మోకాల పాపయ్య, ధరావత్ ఆల్యా ,ధరావత్ మోహన్, ఉప్పు రాజ్ కుమార్, ఉప్పు వెంకటేశ్వర్లు, జాటోత్ భాను , ఎస్. కే .వసీం, సునావత్ శంకర్, ఉప్పు మహేష్ ,గంగాధరి కార్తీక్, నాగెల్లి తరుణ్ ,వాగబోయిన జగ్గారావు, ఎస్.కె కర్ముళ్ల, ఎస్.కె బిల్లా తదితరులు పాల్గొన్నారు.

# 139వ మేడే వేడుకలు

**ఇల్లందు అర్బన్, మే 1, ప్రభాతవార్త:**




139వ మేడే వేడుకలను గురువారం టియుసిఐ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ (యంఎల్) న్యూడెమోక్రసి రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు చంద్ర అరుణ, టియుసిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి లు మాట్లాడుతూ మేడే పోరాట స్ఫూర్తితో నాలుగు లేబర్ కోడ్స్ రద్దుకై పోరాడాలన్నారు. 139 సంవత్సరాల క్రితం చికాగో అమలవీరుల హక్కులను ప్రపంచ కార్మిక వర్గం అనుభవిస్తున్నదన్నారు. మోడీ ప్రభుత్వం దానికి భిన్నంగా కార్మిక చట్టాలను రద్దు చేసి కార్పొరేట్ శక్తులకు అనుగుణంగా చట్టాలను తయారు చేయడం జరుగుతుందని తెలిపారు. 8 గంటల పని విధానంలో మార్పు చేసి 12 గంటల పని విధానాన్ని ప్రవేశపెట్టి నాలుగు లేబర్ కోడ్ లను రూపొందించిందని, ఈ స్థితిలో ప్రపంచ కార్మిక వర్గం అంత ఐక్యం కావాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా కార్మిక వర్గంపై పెరుగుతున్న పని భారానికి వ్యతిరేకంగా పోరాట బాట పట్టాల్సిన అవసరం ఉందని, దేశ కార్మిక వర్గమంతా మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై ఒక తాటిపైకి వచ్చి మేడే స్ఫూర్తిని కొనసాగించాలని, మేడే అమరవీరులు అందించిన పోరాట స్ఫూర్తిని కొనసాగిస్తూ బలమైన కార్మిక పోరాటాలు నిర్మించాలని పిలుపునిచ్చారు. 4 లేబర్ కోడ్స్ వ్యతిరేకంగా ఈనెల 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు ఆర్ బోస్, ఎస్డి రంజాన్, అయ్యోరి జోగయ్య, టియుసిఐ ఇల్లందు ఏరియా అధ్యక్ష, కార్యదర్శులు పాయం వెంకన్న, మల్లెల వెంకటేశ్వర్లు, నాయకులు వేముల గురునాథం, కూనూరి వీరన్న, బోళ్ళ సీతారాములు, బొల్లి రవి, కొత్తపల్లి రఘు, భూక్య రాజేష్, రెడ్డెబోయిన గోపి, గట్టు ఎలేందర్, ప్రేమ్, భారతి, కుమార్, రమణ మాట్ల శ్రీను, అరుణ, యశోద, భూలక్ష్మి, ఉమా, మహేష్, సదా, పప్పు, నందు, మోటం సంపత్, భాజ్య శ్రీను, రఫీ, రాజు, రాజమ్మ, రెడ్డి, బాబురావు, దూదిమెట్ల ఉమా తదితరులు పాల్గొన్నారు.

# వేసవి శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలి

**గుండాల మే 1 ప్రభాతవార్త :**



ఏజెన్సీ ప్రాంతంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల శారీరక మానసిక వికాసం పెంపొందించేందుకు జిల్లా కలెక్టర్ ఆదేశాలతో గుండాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ నెల 5 నుండి ప్రారంభించనున్న వేసవి శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ కే పార్వతమ్మ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు వేసవి సెలవులు వృధా చేయకుండా విద్యార్థుల ప్రతిభను మెరుగుపరుచుకునేందుకు ఈ శిబిరం ఎంతో దోహదపడుతుందన్నారు. పెయింటింగ్, డ్రాయింగ్, పాటలు, యోగా, కరాటే, చదువుపై తదితర అంశాలపై సూచితులైన వారిచే ఉచితంగా శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. ఆరవ తరగతి నుండి 9వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఈనెల 3 నుండి శిక్షణ శిబిరంలో పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు.

# ఎస్పీ చేతుల మీదుగా నగదు పురస్కారం

**గుండాల, మే 1 ప్రభాతవార్త :**




జిల్లా ఎస్పీ రోహిత్ రాజు చేతులమీదుగా గుండాల సీఐ రవీందర్ ఉత్తమ సేవా రివార్డును గురువారం అందుకున్నారు. ఏజెన్సీ ప్రాంతంలో ఉత్తమ సేవలు అందించినందుకు గాను క్యాష్ రివార్డును ఎస్పీ కార్యాలయంలో అందించారు. ఈ పురస్కారాన్ని అందుకున్నందుకు చాలా సంతోషంగా ఉందని ఏజెన్సీ మారుమూల ప్రాంతంలో మరిన్ని సేవలందించేందుకు కృషి చేస్తానని ఫ్రెండ్లీ పోలీస్ పై ప్రజల్లో విస్తృతంగా ప్రచార నిర్వహించి పోలీస్ అంటే భయం లేకుండా ప్రతి ఒక్కరు నేరుగా పోలీస్ స్టేషన్ కు వచ్చి తమ సమస్యలను పరిష్కరించుకునేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ అవార్డు అందించినందుకు ఎస్పీకి ధన్యవాదాలు తెలిపారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# ఉగ్రవాదులను శిక్షించాలి..

**ఇల్లందు టౌన్, మే1, ప్రభాతవార్త:**



జమ్మూ కాశ్మీర్ లోని పహల్గాం వద్ద టూరిస్టులపై దాడి చేసి హత్య చేసిన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని జాతీయ మాల మహానాడు డివిజన్ అధ్యక్షుడు కాలే పుల్లయ్య డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలో జరిగిన ఆ సంఘ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉగ్రవాదుల దాడిలో అమాయక పర్యాటకులు ప్రాణాలు కోల్పోవడం బాధాకరమన్నారు. మతాలను లక్ష్యంగా చేసుకొని దాడులు చేయడం సరికాదన్నారు. భారతదేశం మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుంది అన్నారు. ఇటువంటి చర్యలు జరగకుండా కేంద్రం కఠిన చట్టాన్ని తీసుకురావాలని కోరారు. టెర్రరిస్టుల వైఖరి కి వ్యతిరేకంగా ప్రతి ఒక్కరూ సమైక్యంగా పోరాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో వేమూరి సాల్మన్, మలిపెద్ది కమల్, అబ్బూరి సునీల్, రామకృష్ణ, నవీన్, భిక్షపతి తదితరులు ఉన్నారు.

# ఘనంగా 139వ మేడే వేడుకలు

**ఇల్లందు, అర్బన్, మే 1, ప్రభుతవార్త :**



ప్రపంచ కార్మిక దినోత్సవం 139వ మేడే వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. స్థానిక కూరగాయల మార్కెట్ వద్ద గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం, గనులు, వివిధ విభాగాలలో నేతలు జెండాను ఆవిష్కరించారు. అదేవిధంగా ఏఐటియుసి ఆధ్వర్యంలో స్థానిక యూనియన్ కార్యాలయం, గనులు, పలు విభాగాలలో నేతలు జెండాలను ఆవిష్కరించారు. టిబిజికెయస్ ఆధ్వర్యంలో నేతలు జెండాలను ఆవిష్కరించారు.

# మహిళలకు భద్రత కల్పించాలి..

**ఇల్లందు అర్బన్, మే 1, ప్రభాతవార్త:**




మహిళలకు భద్రత సౌకర్యాలు కల్పించాలని ఇల్లందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి అన్నారు. మే డే సందర్భంగా మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో గురువారం కోర్టు ఆవరణలో న్యాయ చైతన్య సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మేడే చారిత్రాత్మక దినోత్సవం అన్నారు. పురుషులతో పాటు మహిళలకు కూడా సమాన హక్కులు, సమాన పనులు, సమాన వేతనం ఉంటాయన్నారు. మహిళలు పనిచేసే చోట వారిపై లైంగిక చర్యలకు పాల్పడితే చట్టరీత్యా కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. పని ప్రదేశాలలో యాజమాన్యాలు మహిళలకు అవసరమైన సౌకర్యాలను కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఇల్లందు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కాంపల్లి ఉమామహేశ్వర రావు, తపాల, కోర్టు, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## రైతులు మేలైన యాజమాన్య పద్ధతులు పాటిస్తే మంచి లాభాలు

**దమ్మపేట, మే 1 ప్రభాతవార్త:**



రైతులు మామిడి సాగులో మేలైన యాజమాన్య పద్ధతులు పాటించడం ద్వారా మంచి లాభాలు చేకూరతాయని అశ్వారావుపేట వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ హేమంత్ కుమార్ పేర్కొన్నారు. గురువారం దమ్మపేట మండలంలోని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తన వ్యవసాయ భూమి లింగాలపల్లిలో 5 ఎకరాలలో మామిడి సాగు చేశారు. వీటిని గురువారం పరిశీలించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ మామిడి పండ్లు మంచి రంగు వచ్చాయని దీన్ని సౌదీ వాళ్ళకు ఎకరా రూ.70వేల చొప్పున అమ్మడం జరిగిందన్నారు. లోకల్‌లో అదే ఎకరాకు రూ.30వేలు అయితే విదేశాలకు అమ్మడం ద్వారా రూ.70వేలు వచ్చినట్లు తెలిపారు. దీంతో రైతులకు మంచి లాభం వస్తుందని కావున రైతులు ఈ మామిడి పంటను వేసుకోవడం వల్ల మంచి లాభదాయకమని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త సందీప్ కుమార్, నళిని, రైతులు దొడ్డ ప్రసాద్, కొయ్యల అచ్యుతరావు, బండి నాగేశ్వరావు, కాసాని ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఎమ్మెల్యే జారె సుడిగాలి పర్యటన

**దమ్మపేట, మే 1 ప్రభాతవార్త:**



అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ గురువారం మండలంలో సుడిగాలి పర్యటన చేశారు. ముందుగా గండుగులపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించి పలువురి వద్ద నుండి పలు సమస్యలపై దరఖాస్తులను స్వీకరించారు. 10వ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. మేడే సందర్భంగా గ్రామ పంచాయతీ సిబ్బందిని సన్మానించారు. నాగుపల్లి హైస్కూల్‌లో వేసవి క్రీడా శిక్షణ తరగతులను ప్రారంభించారు. అనంతరం పలు వివాహ వేడుకలలో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. అదే విధంగా చలమప్పగూడెంలో అనారోగ్యంతో బాధపడుతున్న నారబోయిన నర్సింహారావు, బండారి సురేష్‌లను పరామర్శించి ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమాలలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మేడే వేడుక

**దమ్మపేట, మే 1 ప్రభాతవార్త:**

మండలంలోని గండుగులపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గురువారం కార్మికుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ కార్మికులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్మికులు కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జిల్లా కబడ్డీ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ పర్సా వెంకట్, నియోజకవర్గ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## కొత్తఅల్లిగూడెంలో సమ్మక్క, సారక్క జాతర

**అశ్వారావుపేట రూరల్, మే 1 ప్రభాతవార్త:**



మండల పరిధిలోని కొత్తఅల్లిగూడెం గ్రామంలో సమ్మక్క, సారక్క జాతర వేడుక ఘనంగా జరుగుతుంది. 2వ రోజైన గురువారం చిన్న, పెద్ద తేడా లేకుండా జాతర వేడుకలో పాల్గొని పూజలు చేస్తూ మొక్కుబడులు చెల్లించుకుంటున్నారు. అమ్మవారికి నైవేద్యాలు, కుంకుమ పూజలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పూజారి కోర్స కిషోర్, వెంకమ్మ, కోర్స సుశీల, కన్నారావు, రాజు, శ్రీను, బాలరాజు, రాజులు, వెంకటలక్ష్మి, రాంబాబు, భీమమ్మ, జోగారావు, సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## దమ్మపేటలో మాస్‌లైన్ ఆధ్వర్యంలో మేడే వేడుకలు

**దమ్మపేట, మే 1 ప్రభాతవార్త:**



ప్రపంచ కార్మికులారా ఏకంకండి పోరాడితే పోయేదేమి లేదు బానిస సంకెళ్ళు తప్ప అనే నినాదంతో సిపిఐ ఎంఎల్ మాస్‌లైన్ ఆధ్వర్యంలో గురువారం మేడే కార్యక్రమాలు దమ్మపేటలో జరిగాయి. ఈ సందర్భంగా జెండా ఆవిష్కరణల అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి అమర్లపూడి రాము మాట్లాడుతూ చికాగో నగరంలో 139 సంత్సరాల క్రితం కార్మికులు వారి హక్కుల కోసం పని గంటల కసం పోరాడుతున్న క్రమంలో అప్పుడున్న ప్రభుత్వాలు కార్మికులపై కాల్పులు జరపడం వలన వేలాది మంది కార్మికులు మరణించారన్నారు. రక్తం ఏరులై పారుతున్న క్రమంలో కార్మికుడు తన చొక్కాను ఎర్రటి రక్తంలో ముంచి ఎగురవేసిన జెండానే నేటి మేడే అని అన్నారు. కార్మికులు వారి హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పండూరి వీరబాబు, కాక వెంకటేష్, కాంతారావు, పోతురాజు, అనిల్‌కుఆమర్, జగన్, మహేష్, నాగమణి, రవి, రాజు, పాపారావు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల శ్రేయస్సే కాంగ్రెస్‌ప్రభుత్వ లక్ష్యం

### - పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

**మణుగూరు, ప్రభాతవార్త, మే 01 :**



కార్మికుల శ్రేయస్సే కాంగ్రెస్‌ప్రభుత్వ లక్ష్యమని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన గురువారం పట్టణంలోని మణుగూరు కాలరీస్ కోల్ లారీ లోడింగ్ అన్‌లోడింగ్ వర్కర్స్ యూనియన్(ఐఎన్‌టీయూసీ) కార్యాలయం రాజీవ్ గాంధీభవన్‌లో మేడే సందర్భంగా మేడే జెండా ఆవిష్కరించి మాట్లాడారు. మేడే ఒక చారిత్రాత్మకమైన చైతన్య దినమని అన్నారు. చికాగోలో ఉన్న కొంతమంది రక్తతర్పణం చేసి కేవలం తమ దేశంలో ఉండే కార్మికుల కోసమే కాకుండా ప్రపంచాన్నంతటికీ కొత్తవెలుగులు అందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, టౌన్ అధ్యక్షులు శివసైదులు, రాంబాబు, ఈశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా మేడే వేడుకలు

**అశ్వారావుపేట రూరల్, మే 1, ప్రభాతవార్త:**

ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే వేడుకలను గురువారం అశ్వారావుపేట మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జెండాలను ఎగుర వేసి కార్మికులు వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు.

### సిఐటియు ఆధ్వర్యంలో:




సిఐటియు ఆధ్వర్యంలో 139వ మేడే దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక మున్సిపాలిటీ కార్యాలయం, భవన నిర్మాణ కార్మికుల కార్యాలయంల వద్ద జెండానులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ మాట్లాడుతూ మేడే అంతర్జాతీయ కార్మిక వర్గ ఐక్యతకు సంకేతమని, కార్మిక వర్గ విజయానికి చిహ్నామని, కార్మిక వర్గ ప్రతిఘటన వల్లనే 8గంటల పని దినం చట్టం చేయబడిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ కె నర్సింహారావు, సోడెం ప్రసాద్, అప్పన్న, కామేశ్వరావు, వెంకన్నబాబు, చెన్నారావు, లక్ష్మణరావు, ఏసు, నాగేంద్ర, వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

### సిపిఐ ఆధ్వర్యంలో:




ప్రపంచ కార్మికుల దినోత్సవాన్ని సిపిఐం, ఎఐటియుసిల మండల సమితిల ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక మియాజానీ భవనం వద్ద జెండాను ఆవిష్కరించి భారీ ర్యాలీ నిర్వహించారు. ఎఐటియుసి యూనియన్ అడ్డాల వద్ద, మండలంలోని పలు గ్రామాల్లో జెండాలను ఎగుర వేశారు. ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి సయ్యద్ సలీమ్ మాట్లాడుతూ ఎర్రజెండాను ఎవరు తయారు చేయలేదని ఆ ఎర్రజెండా కార్మికుల హక్కుల కోసం అసువులు బాసిన కార్మికుల పోరాట యోధుల రక్తం నుండి పుట్టిందని అన్నారు. కష్టపడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను బిజెపి తుంగలో తొక్కుతూ 4 లేబర్ కోడ్‌లుగా విభజించి కార్పొరేట్‌లకు కొమ్ముకాస్తుందని వీటికి వ్యతిరేకంగా పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో గన్నెన రామకృష్ణ,జైన్లావుద్దీన్, నూకవరపు విజయ్‌కాంత్, పఠాన్ జలాల్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం, సిఐటియుల ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు

**దమ్మపేట, మే 1 ప్రభాతవార్త:**

మండల కేంద్రం దమ్మపేటలో సిపిఎం, సిఐటియుల మండల కమిటీల ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించి అనంతరం జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మోరంపూడి శ్రీనివాసరావు, భోగి సత్యం, దొడ్డ లక్ష్మీనారాయణ, పానుగంటి ఆదినారాయణ, కామినేని రమేష్, కొప్పుల శ్రీనివాసరావు, రఘు, కృష్ణ, ఆశాలు, మధ్యాహ్నభోజన కార్మికులు, హమాలీ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# అకాల వర్షం కారణంగా తడిసిన ధాన్యంను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే

- తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని కలెక్టరేట్ ఫోన్
- తక్షణమే కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చిన జిల్లా కలెక్టర్

వైరారూరల్,మే01,ప్రభాతవార్త:





దోపిడి ప్రభుత్వమే ప్రజా ప్రభుత్వమని రాష్ట్రంలో దోపిడి చేస్తున్న కాంగ్రేస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని చెప్పుకుంటూ ప్రగల్బాలకు పాల్పడుతుందని ప్రజా సమస్యలను రైతు సమస్యలను పట్టించుకోకుండా 420 హామీలు ఇచ్చిన ప్రభుత్వం కాంగ్రేస్ ప్రభుత్వం అని వైరా మాజీ శాసనసభ్యులు, వైరా నియోజకవర్గ ఇంచార్జి మదన్‌లాల్ అన్నారు. గురువారం వైరా మండల పరిధిలో సిరిపురం గ్రామం నుండి దాచాపురం గ్రామం వరకు రోడ్డుపై ఉన్న ధాన్యపు రాశులను ఆయన పరిశీలించారు. పలువురు రైతులు గత నాలుగు రోజులుగా కురుస్తున్న అకాల వర్షాల కారణంగా ధాన్యం తడిసి పలు ఇబ్బందులకు గురవుతున్నామని అదేవిధంగా ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర లేకుండా మిల్లర్లు కొనుగోలు చేస్తున్నారని, తద్వారా తీవ్ర నష్టం వాటిల్లుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. మండల పరిధిలో సిరిపురం, నారపునేనిపల్లి, విప్పలమడక, దాచాపురం, గరికపాడు గ్రామాల్లో రోడ్డుపై నిల్వ ఉంచిన ధాన్యపు రాశులను ఆయన పరిశీలించారు. రైతులు ఆవేదనను గమనించి జిల్లా కలెక్టర్ ముజామ్మిల్‌ఖాన్ ఫోన్ ద్వారా సంప్రదించి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, తక్షణమే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏరానపటు చేసి మద్దతు ధర ప్రకారం కొనుగోలు చేయాలని కోరారు. అదేవిధంగా సంచుల కొరత లేకఉండా తీర్చాలని, అదేవిధంగా రైతులు అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేయకఉండా కొనుగోలు చేసిన ఏకైక ప్రభుత్వం టిఆర్ఎస్ ప్రభుత్వం అని తక్షణమే కాంగ్రేస్ ప్రభుత్వం కూడా ఎలాంటి ఆంక్షలు లేకుండా పరుగులు లేకఉండా ధాన్యం కొనుగోలు చేయాలని రైతులకు కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు, మాజీ ఎంపిపి కట్టా కృష్ణార్జున్‌రావు, వైరా మున్సిపాల్ మాజీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, టిఆర్ఎస్ నాయకులు కామినేని శ్రీనివాసరావు, లాల్‌మహ్మద్, కారుకొండ బోస్, తన్నీరు కిషోర్, అయినాల కనకరత్నం తదితరులు పాల్గొన్నారు.

# తల్లాడలో ఘనంగా మే డే ఉత్సవాలు

తల్లాడ, మే 01, ప్రభాతవార్త



తల్లాడ మండలంలో మే డే ఉత్సవాలు ఘనంగా జరుపుకున్నారు. స్థానిక సిపిఎం కార్యాలయం వద్ద సిపిఎం మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు జెండా ఆవిష్కరించిన అనంతరం మాట్లాడుతూ చికాగో నగరంలో 18 గంటల పనిదినాలకు వ్యతిరేకంగా జరిపిన కాల్పుల్లో 8 మంది ప్రాణ త్యాగాల ఫలితంగా వచ్చిన మే డేను కార్మికులు అప్పటి నుండి మే డే జరుపుకుంటున్నారని గుర్తు చేశారు. కార్మికులకు 8 గంటలు పనిదినాలు కల్పించాలని చట్టాలు వచ్చినా కేంద్ర ప్రభుత్వం వాటిపై ఉక్కుపాదం మోపుతూ కార్మికులు, కర్షకులకు వ్యతిరేకంగా చట్టాలు రూపొందించిందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో నల్లమోతు మోహన్‌రావు, షేక్ మస్తాన్, తవిడి శెట్టి శ్రీనివాసరావు, ముచ్చింతల చెన్నయ్య, సత్తెనపల్లి నరేష్, పులి వెంకట నర్సయ్య, చల్లా నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## టియుసిఐ ఆధ్వర్యంలో...

టియుసిఐ ఆధ్వర్యంలో స్థానిక మిల్లుల వద్ద 139వ మే డే ఉత్సవాలు సందర్భంగా ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి డి.శ్రీనివాసరావు, జిల్లా నాయకులు ఎస్‌కె. లాల్‌మియా మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న 44 చట్టాలను అమలుచేసిన దేశంలో 50 కోట్ల మంది కార్మికుల సమస్యలు పరిష్కరించాల్సిన ప్రభుత్వం విస్మరించడం శోచనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో కొండే వెంకటేశ్వర్లు, రమణ, దేవదానం, కృష్ణారావు, రామకృష్ణ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఫనితి సైదులు ఆధ్వర్యంలో ఘనంగా మేడే వేడుకలు

- మేడే స్ఫూర్తితో కార్మికుల సమస్యలపై పోరాడదాం
- సామ్రాజ్యవాదం, మతోన్మాదం, కార్పొరేట్ సంస్థలను వ్యతిరేకించండి

వైరా,మే01,ప్రభాతవార్త:

వైరా మున్సిపాలిటీ 7వ వార్డులో వైరా నియోజకవర్గ నాయకులు ఫణితి సైదులు ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించి మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ చికాగో నగరంలో పెట్టుబడిదారుల తుపాకులకు ప్రాణాలను బలిదానం చేసిన కార్మికుల పోరాట చరిత్రను, త్యాగాలను స్మరించుకుంటూ మేడే పోరాట స్ఫూర్తితో శ్రమ దోపిడి, అసమానలు, సామ్రాజ్యవాదం, మతోన్మాదం, కార్పొరేట్ సంస్థలకు వ్యతిరేకంగా కార్మికులు నిరంతరం పోరాడాలని అన్నారు. తన సొంత ఖర్చుతో 200 మంది కార్మికులకు లేబర్ ఇన్సూరెన్స్ చేపించి కార్మికులను అండగా నేను ఉన్నానని, 365 రోజులు కార్మికులకు పని చూపిస్తూ వారి యొక్క కుటుంబాలు నా యొక్క కుటుంబం అని వారికి అండదండగా వెన్నంటూ ఉంటానని చెప్పారు.

# అన్నారుగూడెంలో ఇళ్ళు మంజూరు చేయాలని ధర్నా

తల్లాడ, మే 01, ప్రభాతవార్త



మండల పరిధిలోని అన్నారుగూడెంలో అర్హులైన ఇళ్ళు మంజూరు కాలేదని దళితులు ఎంపిడిఓ కారుకు అడ్డంగా బైఠాయించి నినాదాలు చేశారు. ఇటీవల ప్రభుత్వం ప్రతి పంచాయితికి గృహలు మంజూరు చేయగా ఇందిరమ్మ కమిటీల ద్వారా గృహాలు ఎంపిక చేసిన విషయం తెలిసిందే. అన్నారుగూడెంకు చెందిన కొందరు తమకు ఇళ్ళు మంజూరు చేయాలని పంచాయితీ కార్యాలయానికి వెళ్ళి వస్తున్న ఎంపిడిఓ సురేష్‌బాబును కారును అడ్డగించి, ఆందోళన చేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ సురేష్‌బాబు మాట్లాడుతూ రెండవ దఫా కూడా ఇళ్ళు మంజూరవుతాయని, అర్హులకే మంజూరయ్యేలా కృషిచేస్తానని హామి ఇచ్చారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

# కనీస వేతన చట్టం అమలు చేయాలి

- పోరాటాలలో కార్మికులు భాగస్వాములు కావాలి
- కారేపల్లి మండల కార్యదర్శి వై.ప్రకాష్

కారేపల్లి మే 1 ప్రభాతవార్త :



అసంఘటిత కార్మికులకు కనీస వేతన చట్టం అమలు చేయాలని సమస్యల పరిష్కారంలో కార్మికులు భాగస్వామ్యులు కావాలని కారేపల్లిమండల కార్యదర్శి వై ప్రకాష్ అన్నారు. సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో 139 వ మే డే సందర్భంగా గురువారం సింగరేణి మండలం కారేపల్లి పేరుపల్లి మాదారం గ్రామపంచాయతీ గ్రామాలలో ఘనంగా మేడే జెండాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి వై ప్రకాష్ కోయిల శ్రీనివాస్ ఐ ఎఫ్ టి యు నాయకులు ఎర్రయ్య మాట్లాడుతూ నాటి అమరత్వం పోరాటాల సందర్భంగా భారత కార్మిక వర్గం 8 గంటల పరిధినాలను ఉద్యోగ భద్రతను హక్కులను చట్టాలను కార్మిక వర్గం సాధించిందన్నారు. ఎన్నో త్యాగాలతో సాధించుకున్న వివిధ కార్మిక రైతాంగ చట్టాలను మతోన్మాద బిజెపి మోడీ ప్రభుత్వం 44 కోడులుగా ఉన్న కార్మిక చట్టాలను నాలుగు కోడులుగా మార్చి 8 గంటల పని దినాలను మార్చి 12 గంటల పని దినాల అమలుకు ఫోను కొన్నది అన్నారు. దేశంలో ఉన్న ప్రభుత్వ రంగ పరిశ్రమలను ప్రైవేటు వ్యక్తులకు సంస్థలకు బహుళజాతి కంపెనీలకు భూములతో సహా ఆదాని అంబానీలకు తాకట్టు పెట్టిందన్నారు. నిరుద్యోగాన్ని పేదరికాన్ని పెంచి పోషిస్తుందని కనీస వేతన చట్టాన్ని కూడా అమలు చేయడం లేదు గతంలో సాధించుకున్న వన్ ఆఫ్ సెవెంటీ వీసా 2006 అటవీ హక్కుల చట్టాలను అమలు చేయకపోగా 2022 నూతన అటవీ సంరక్షణ నియమావళి చట్టాన్ని తీసుకువచ్చి పై వాటి రద్దుకు పూనుకొందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఐ ఎఫ్ టి యు మండల నాయకులు కంచర్ల శ్రీనివాస్ రెడ్డి అలెన్ గురవయ్య కావేటి నాగేశ్వరరావు వై జానకి కుర్ర శ్రీనివాస్ గడ్డం వెంకన్న దానసరి రామ్మూర్తి బైరుమల లక్ష్మయ్య నాగేశ్వరరావు నరసింహారావు నరేష్ సతీష్ అలం చంద్రయ్య సుగుణ మంగమ్మ స్వరూప మల్కు వెంకన్న హరీష్ పుల్లన్న పాయం శ్రీను గణేష్ ఉపేందర్ బక్కులు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# సొసైటీ డైరెక్టర్ చిత్రపటానికి నివాళులర్పించిన రామ్ రెడ్డి

కామేపల్లి, మే 1 ప్రభాతవార్త :



కామేపల్లి మండలం జాస్తిపల్లి గ్రామంలో సొసైటీ డైరెక్టర్ దేవేం డ్ల యాదగిరి చిత్రపటానికి తె లంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి గురువారం పూల మాలవేసి నివాళులర్పించారు. రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి యాదగిరి ఇటీవల మృతి చెందడం బాధాకరమన్నారు. యాదగిరి మృతి పట్ల తీవ్ర సంతాపాన్ని వారి కుటుం బానికి ప్రగడ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి,పిం జరమడుగు మాజీ ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య,మండల కాంగ్రెస్ నాయకులు దేవుండ్ల రామకృష్ణ పాల్గొని యాదగిరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# వేంసూరులో సిపిఐ ఏఐటీయూసిల ఆధ్వర్యంలో ఘనంగా మేడే వేడుకలు

*వేంసూర్,మే 1,ప్రభాతవార్త :*

వేంసూరు లో మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. మండల కేంద్రంలో జెండాను సెక్రెటరీ షేక్. లాల్ మహమ్మద్ ఆవిష్కరించారు. కందుకూరు లో మేడే జెండాను జిల్లా కౌన్సిల్ సభ్యులు రామలక్ష్మీ, కల్లూరుగూడెంలో జెండాను ఎఐవైఎఫ్ సత్తుపల్లి డివిజన్ అధ్యక్షులు షేక్. హమీద్ ఆవిష్కరించారు. వెంకటాపురంలో మరియు భగత్ సింగ్ నగర్ లో పార్టీ జెండాను మహిళా సమాఖ్య నాయకులు షేక్. రంజాన్ బి ఆవిష్కరించారు. ఎర్రగొండపాడు గ్రామంలో సెక్రటరీ తుమ్మల శీను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాల్లో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ పాల్గొని మాట్లాడుతూ, చికాగో నగర అమరవీరుల స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలను విస్తృత పరచాల్సిన అవసరం ఉందని కేంద్రంలో నరేంద్ర మోడీ అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక రైతు వ్యతిరేక ప్రజావ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని, ఆయన పిలుపునిచ్చారు. ప్రజా సమస్యలపై భారత కమ్యూనిస్టు పార్టీ నిరంతరం పోరాడుతుందని, ఆనాడు 139 సంవత్సరాల క్రితం చికాగో నగరంలో జరిగిన ఎనిమిది గంటల పని దినం కోసం నేడు పాలకులు పనిగంటలు పెంచేందుకు ప్రయత్నం చేస్తున్నారని ఈ




ప్రయత్నాన్ని అడ్డుకునే పోరాడుకపోతే రాబోయే కాలంలో కార్మిక వర్గం తీవ్రంగా నష్టపోతుందని, కార్మిక వర్గం చైతన్యమై పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వేంసూరు మండల నాయకులు రామలక్ష్మి, లాల్ మహమ్మద్, ఎస్. కె రంజాన్ బీ, ఎస్కే. హమీద్, వ్యవసాయ కార్మిక సంఘ నాయకులు వెంకటమ్మ, అంజమ్మ, తుమ్మల శీను నాగరాజు, సత్యవతి సెంచమ్మ ఇట్ట వెంకటేష్, చెంచమ్మ, అబ్బులమ్మ ఎనిమిది గ్రామాల్లో జెండాల ఆవిష్కరించడం జరిగింది ఆవిష్కరించడం జరిగింది.

# సత్తుపల్లిలో మేడే వేడుకలు...

## - జెండాలు ఎగరవేసిన కార్మిక సంఘ నేతలు...

*సత్తుపల్లి మే1 ప్రభాతవార్త :*

ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా మండల కేంద్రమైన సత్తుపల్లిలో సిపిఐ కాంగ్రెస్ సిపిఎం, ఎంఎల్ పార్టీ లా అనుబంధ కార్మిక సంఘ ఐఎన్టీయూసీ, ఏఐటీయూసీ, సిఐటియు, యూనియన్ల నాయకుల ఆధ్వర్యంలో పట్టణంలోని పలు వీధుల్లో, సింగరేణి ఓపెన్ కాస్ట్ గనుల్లో గురువారం ఎర్రజెండాలు ఎగరవేసి మేడే ఉత్సవాలు జరుపుకున్నారు. సికాగో నగరా అమరవీరుల స్ఫూర్తితో రానున్న కాలంలో పోరాటాలకు సిద్ధం కావాలని ఆనాటి అమరవీరులు సాధించిన ఎనిమిది గంటల పని దినం నేడు పాలకులు విచ్ఛిన్నం చేసే కుట్రలకు పాల్పడుతున్నారని వీటిని తిప్పికొట్టే కార్మిక వర్గం చైతన్యవంతంగా పోరాడాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ అన్నారు. సిపిఐ సత్తుపల్లి డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో లలిత కుమారి హాస్పిటల్ రోడ్ లో జెండాను దండు ఆదినారాయణ ఆవిష్కరించారు. సింగరేణి కాలనీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జెవిఆర్ఓసిలో జెండాను సీనియర్ కార్మికుడు కామ్రేడ్ ఉపేంద్ర చారి ఆవిష్కరించారు. ఏఐటీయూసీ కార్యాలయ స్థలం వద్ద జెండాను నిమ్మటూరు రామకృష్ణ ఆవిష్కరించారు. వెంగళరావు నగర్ ఆర్టీసీ లో మేడే జెండాను ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర నాయకులు పార్టీ అప్పారావు ఆటో యూనియన్ జెండాను ఆటో యూనియన్ జిల్లా నాయకులు కేశవరావు పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ జెండాను కాగితం వెంకటేశ్వర్లు కామ్రేడ్ నరేంద్ర ఆవిష్కరించారు. సింగరేణి క్వార్టర్స్ లో మేడే జెండాను కామ్రేడ్ సుధాకర్ సత్తుపల్లి పట్నంలో పుట్టపర్తి వ్యాపారుల జెండాను కాంగ్రెస్ సత్యనారాయణ పట్టణంలో సిపిఐ ఏఐటియుసి కిష్టారం ఓసి సిఎస్పి సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో 20 సెంటర్లలో మేడే జెండా ఆవిష్కరించారు. ఎంఎల్ మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో కాకర్లపల్లి రుద్రాక్ష పల్లి సింగరేణిలో ఆ పార్టీ నాయకుడు శరత్ జండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సముద్రాల సుధాకర్ జే వి ఆర్ ఓ సి



సెక్రెటరీ నరసింహారావు ఎన్ రామకృష్ణ తడికమళ్ళ యోగు ధారా భీమయ్య సూర్య ప్రకాష్ సుధాకర్ కాయత వెంకటేశ్వర్లు మల్లికార్జున్ నరేంద్ర సురేష్ కోన వెంకటేశ్వర్లు జోసఫ్ ఎస్ కే రహమతుల్లా డివిజన్ అధ్యక్షుడు ఎస్కే హమీద్ ఆర్టీసీ నాయకులు పార్టీ అప్పారావు తిరుపతయ్య గోపాలరావు మోలానా రాంబాబు పిఎన్ రావు బాల రావు ఆటో యూనియన్ నాయకులు కేశవరావు మురళీకృష్ణ రమేష్ పెయింటింగ్ నాయకులు వసంతరావు ఆనంద్ రమేష్ మోలానా సత్తార్ ఎస్ కే షఫీ సింగరేణి ఖమ్మంపాడు సత్యనారాయణ ప్రభాకర్ కృష్ణ వందలాది మంది కార్మికులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగిందిసిపిఐ ఏఐటియుసి లా ఆధ్వర్యంలో ఘనంగా మే డే వేడుకలు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఏఐటియు సి ఆధ్వర్యంలో సత్తుపల్లిలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. సికాగో నగరా అమరవీరుల ఆటో యూనియన్ జెండాను ఆటో యూనియన్ జిల్లా నాయకులు కేశవరావు ఆవిష్కరించారు పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ జెండాను కాగితం వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు కామ్రేడ్ నరేంద్ర ఆవిష్కరించారు సింగరేణి క్వార్టర్స్ లో మేడే జెండాను కామ్రేడ్ సుధాకర్ ఆవిష్కరించారు సత్తుపల్లి పట్నంలో పుట్టపర్తి వ్యాపారుల జెండాను కాంగ్రెస్ సత్యనారాయణ ఆవిష్కరించారు పట్టణంలో సిపిఐ ఏఐటియుసి కిష్టారం ఓసి సిఎస్పి సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో 20 సెంటర్లలో మేడే జెండా ఆవిష్కరించడం జరిగింది.

# సింగరేణిలో మేడే ఉత్సవాలు...

## - జెండా ఎగరవేసిన ఎమ్మెల్యే డాక్టర్ మట్ట...

*సత్తుపల్లి మే1 ప్రభాతవార్త :*

ప్రపంచ కార్మికుల దినోత్సవం సందర్భంగా సత్తుపల్లి సింగరేణి లోని కిష్టారం జేవిఆర్ఓ సి జెవిఆర్ సిహెచ్ పిల్లో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు గురువారం ఘనంగా నిర్వహించారు. మే డే ఉత్సవాల సందర్భంగా కిష్టారం ఓసి లో ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ విజయకుమార్లు హాజరై జెండా ఆవిష్కరించి కార్మికులకు మేడే శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే దంపతులుపహాల్గామ్ లో తీవ్ర వాదుల దాడిలో మరణించిన వారికీ శాంతి చేకూరాలి అని మోనం పాటించారు. అనంతరం వారు మాట్లాడుతూ మేము గెలిచిన తరువాత కాంగ్రెస్ ప్రభుత్వం సహకారం తో సత్తుపల్లి సింగరేణి కార్మికులు సమస్యలు ఎన్నో పరిష్కరించాము అని, సింగరేణి కాంట్రాక్టర్ లతో మాట్లాడి 5 నెలలు పెండింగ్ లో వున్న కార్మికుల జీతాలు, శినీ లు ఇప్పించటం జరిగింది అని తెలిపారు... సింగరేణి జనరల్ మేనేజర్ సాలెం రాజు ప్రాజెక్ట్ అధికారులతో మాట్లాడి స్థానిక సమస్యలు పరిష్కరించటం జరిగిందని వారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బోనస్ లు కూడా కార్మికులకు అందించటం జరిగింది అని తెలిపారు... సింగరేణి లో స్థానికులకు 80 ఉద్యోగాలు అందించాలి అని తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు రేవంత్ రెడ్డి కి, రాష్ట్ర మంత్రివర్యులు బట్టి కి, తుమ్మల కి, పొంగులేటి కి తెలియజేయ్యటం వారందరి సహకారం తో సత్తుపల్లి సింగరేణి లో నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి కల్పించటం జరిగింది అని ఎమ్మెల్యే దంపతులు తెలిపారు.. కార్మికులు కష్ట సుఖాల్లో ఎల్లప్పుడూ తోడు, నీడగ ఉంటామని ఎమ్మెల్యే దంపతులు తెలిపారు . ఈ కార్యక్రమం లో సింగరేణి పిఓ నరసింహ రావు, సత్తుపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, మాజీ వైస్ చైర్మన్ సుజాల రాణి, సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహ రావు, ఇమ్మనేని ప్రసాద్ రావు, కిష్టారం గ్రామ కాంగ్రెస్ నాయకులు, సింగరేణి ఉద్యోగులు, కార్మిక సోదరులు, కాంట్రాక్టర్ లు మరియు కాంగ్రెస్ నాయకులు, సింగరేణి కాంగ్రెస్ అనుబంధ సంస్థ ఐఎన్టీయూసీ నాయకులు పాల్గొన్నారు..






# సిపిఎం, సిఐటియు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో 139వ మే డే ఉత్సవాలు

*పెనుబల్లి, మే 01, ప్రభాతవార్త:*




కార్మిక హక్కులు కాల రాస్తున్న కేంద్ర పాలకులకు తగిన బుద్ధి చెప్పాలని సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యుడు చలమాల విఠల్ రావు పిలుపునిచ్చారు. గురువారం పెనుబల్లి మండల కేంద్రం వి.ఎం. బంజర్ సెంటర్ నందు సిపిఎం, సిఐటియు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆనంద ఉత్సాహాలతో ఘనంగా మే డే ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సాయిబాబా గుడి నుండి రింగ్ సెంటర్, హాస్పటల్ వరకు, అంబేద్కర్ సెంటర్ వరకు పెద్ద ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఎర్ర జెండాలు ఎగరవేసి, కార్మికులందరూ మే డే శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ముందుగా సిపిఎం పార్టీ జెండా ఆవిష్కరణ జిల్లా కమిటీ సభ్యులు చలమాల విఠల్రావు చేశారు. సిఐటియు దిమ్మ దగ్గర జెండా ఆవిష్కరణ సీనియర్ సీఐటీయూ నాయకులు తాండ్ర రాజేశ్వర ఆవిష్కరణ చేశారు. హమాలీ యూనియన్ జండా ఆవిష్కరణలు మీ స్వామి, అన్నపురెడ్డి లక్ష్మయ్య, గుజ్జా వెంకటేశ్వర్లు ఎగరవేశారు. భవన నిర్మాణ కార్మిక సంఘం జెండాను కొప్పుల గోవిందరావు, మరొక జెండాను చందు, పెయింటర్స్ వర్కర్స్ జెండాను అంజి, మెకానిక్స్ యూనియన్ జెండాను యూసెఫ్, సెంట్రింగ్ వర్కర్స్ జెండాను కృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం జెండాను గాయం తిరపతి రావు, చెమట విశ్వనాథం ఎగరవేశారు. మండలంలోని లంకపల్లి, సుందరయ్య కాలనీ, కొత్త లంకపల్లి, మండాలపాడు, రామచంద్ర బంజరు, మండాల పాడు క్రాస్ రోడ్, లంకా సాగర్, టేకులపల్లి, బ్రహ్మలకుంట, ఉప్పల చిలక, ఎడ్ల బంజరు, పార్థసారథి పురం, భవన్నపాలెం, పెరికుంట, కొత్త కారాయి గూడెం, తుమ్మలపల్లి గ్రామాలలో సిపిఎం ఆధ్వర్యంలో మే డే ఉత్సవాలు ఘనంగా నిర్వహించి జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చలమాల విఠల్ రావు, సిపిఎం మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు, సిపిఎం మండల కమిటీ సభ్యులు నల్లమల్ల అరుణ ప్రతాప్, చెమట విశ్వనాథం, చలమాల నరసింహారావు, మిట్టపల్లి నాగమణి, తడికమళ్ళ చిరంజీవి, సండే సత్యం, భూక్య ప్రసాద్, గుడిమెట్ల బాబు, చిలకా రామచంద్రుడు, పోతిని బుచ్చియ్య పాల్గొన్నారు.

# కల్లూరులో ఘనంగా మేడే ఉత్సవాలు

*కల్లూరు, మే 01,ప్రభాతవార్త:*

మేడే సందర్భంగా కల్లూరు పట్టణంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కార్మిక సంఘాలు జెండాలు ఆవిష్కరించి జాతీయ రహదారిపై ర్యాలీ నిర్వహించారు మే డే వర్థిల్లాలి కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి అంటూ ర్యాలీలో నినాదాలు చేశారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ డివిజన్ కార్యదర్శి రాజశేఖర్ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వేము రాంబాబు మాట్లాడుతూ ఎర్రజెండా ఏఐటీయూసీ పోరాట ఫలితమే అనేకమంది లబ్ధి పొంది ఆ జెండా కింద ఈనాడు వేతనాలు పెంపుదల హక్కులు లబ్ధి పొందుట లాంటివి జరిగాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ దామాల దయాకర్ రావు, నాయకులు మల్లేష్, కార్మికులు మలేఖ, వంశీ తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా నేలకొండపల్లిలో మేడే వేడుకలు



**నేలకొండపల్లి, మే 1 ప్రభాతవార్త:**

మేడే పర్వదినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం నేలకొండపల్లి నందు బిఆర్ఎస్, దాని అనుబంధ కార్మిక సంఘం, కాంగ్రేస్ పార్టీ, దాని అనుబంధ ఐఎన్‌టియుసి కార్మిక సంఘం, సిపిఎం, సిపిఐఎంఎల్ మాస్‌లైన్ పార్టీ, సిపిఐ వాటి అనుభంద కార్మిక సంఘాలైన సిఐటియు, టియుసిఐ, భవన నిర్మాణ కార్మిక సంఘం, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ వివిద కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మేడే వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. నేలకొండపల్లి లోని వ్యవసాయ మార్కెట్ కమిటి వద్ద మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య బిఆర్ఎస్ పతాకాన్ని ఎగురవేసారు. సమస్యల పరిష్కారం కోసం కార్మికులు అందరూ ఐక్యంగా ఉద్యమించాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ అనుభంద కార్మిక సంఘం నాయకులు కాసాని నాగేశ్వరరావు, నెల్లూరి లీలాప్రసాదు, ఎండి వాజిద్, గొలుసు రవి, గడ్డం గురవయ్య, చింతల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. అలాగే, నేలకొండపల్లి లోని పిఎస్సార్ సెంటర్ నందు కాంగ్రేస్ పార్టీ దాని అనుబంధ ఐన్‌టియుసి సంఘాల ఆధ్వర్యంలో కాంగ్రేస్ పతాకాన్ని ఎగురవేసారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రేస్, ఐఎన్‌టియుసి నాయకులు కొండ ఉపేందర్, ఆర్.బాబురెడ్డి, వంగవీటి నాగేశ్వరరావు, మామిడి వెంకన్న, బొడ్డు బొందయ్య, లక్కం ఏడుకొండలు, జెర్రిపోతుల సత్యనారాయణ, గెల్లా జగన్‌మోహన్‌రావు, దోసపాటి చంద్రశేఖర్, గుండా బ్రహ్మం, చిట్టెంశెట్టి వెంకటేష్, జెర్రిపోతుల అంజనీ, కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు. అంతేకాక, నేలకొండపల్లి లోని రావెళ్ళభవన్ వద్ద మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి, ఖమ్మం రోడ్‌లో మండల సిఐటియు నాయకుడు పగిడికత్తుల నాగేశ్వరరావు అరుణ పతాకాలను ఎగువేసి ప్రసంగించారు. అలాగే, ముజ్జుగూడెంలో సిపిఎం జండాను ఆపార్టీ జిల్లా నాయకుడు గుడవర్తి నాగేశ్వరరావు ఎగురవేసారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు ఏటుకూరి రామారావు, మందడపు మురళీకృష్ణ, బెల్లం లక్ష్మీ, సామాల మల్లిఖార్జునరావు తదితరులు పాల్గొన్నారు. అలాగే, టియుసిఐ అనుబంధ ప్రగతిశీల భవన, నిర్మాణరంగ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నేలకొండపల్లి లోని వివిద ప్రదేశాలలో టియుసిఐ జిల్లా సహాయ కార్యదర్శి పగిడికత్తుల రామదాసు ఎర్ర జండాలను ఎగురవేసి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు హుస్సేన్, వంశీ, నవెల శ్రీనివాసులు, పగిడికత్తుల సాలయ్య, వెంకట్, పెద్దపాక వెంకన్న, రాజపుత్ర జనార్దన్‌సింగ్, పిచ్చయ్య, సట్టు శ్రీను, నాగరాజు, వెంకయ్య తదితరులు పాల్గొన్నారు. అంతేకాక, వివిద ప్రదేశాలలో నేలకొంపల్లి మండల సిపిఐ కార్యదర్శి కర్నాటి భానుప్రసాదు అరుణ పతాకాలను ఎగురవేసారు. అలాగే, మండలంలోని వివిద గ్రామాలలో మేడే దినోత్సవ వేడుకలను వివిద రాజకీయ పార్టీలు, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో కార్మిక సంఘాల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.






## రైతులు ఆందోళన చెందొద్దు..

- ప్రతి చివరిగింజ కొనుగోలు చేస్తాం
- ధాన్యం తూర్పార పట్టి సిద్ధం చేయండి
- నాణ్యతా ప్రమాణాలు పాటించి మద్దతు ధర పొందాలి
- ఇన్ చార్జ్ తహసీల్దార్ కరుణ శ్రీ
- చేగొమ్మ కొనుగోలు కేంద్రం సందర్శన..



కూసుమంచి, మే 1 (ప్రభాతవార్త) :

రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలలో నాణ్యతా ప్రమాణాలు పాటించి, ప్రభుత్వ మద్ధతు ధర, బోనస్ పొందాలని కూసుమంచి ఇన్ చార్జ్ తహసీల్దార్ కరుణ శ్రీ తెలిపారు. గురువారం చేగొమ్మ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కల్లాల్లో ఉన్న ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. రైతులు ఎవరూ అధైర్య పడొద్దని సూచించారు. చివరి ధాన్యం గింజవరకు కొనుగోలు చేస్తామని, తేమశాతం 17 ఉండే విధంగా చూసుకోవాలని, ధాన్యంలో చెత్తాచెదారం లేకుండా ఉంచుకోవాలని కోరారు. వేసవి కాలంలో అకాల వర్షాలు పడే అవకాశం ఉందని, ధాన్యం తడవకుండా టార్ఫాలిన్ లు అందించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ప్రభుత్వ నింబంధనల ప్రకారం ధాన్యం రైతులు సిద్ధం చేసిన 18 గంటల్లో కాంటాలు వేసి మిల్లర్లకు తరలించేందుకు సిద్ధంగా ఉందని చెప్పారు. చేగొమ్మ సొసైటీ సిబ్బంది రైతులకు అన్ని రకాల సహాయ సహకారం అందజేయటానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. అన్నదాతలు ఎవరూ కూడా దళారులను నమ్మి వడ్లను తక్కువ రేటుకు అమ్ముకొని నష్టపోవద్దని సూచించారు. రైతులు అపోహలు నమ్మి నష్టపోవద్దని సూచించారు. సొసైటీ ఆధ్వర్యంలో రైతులకు అన్నివిధాలా సహాయసహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ బడేటి శ్రీను, సీఈవో రామకృష్ణ, నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ కొండపర్తి సురేష్, చేగొమ్మ మాజీ ఉప సర్పంచ్ బత్తుల నాగేశ్వరరావు, రైతు నాయకులు నర్రా కోటయ్య, మద్దినేని మోహన్ రావు, వెంకన్న, మల్లెబోయిన లింగయ్య, కేశవాపురం గ్రామస్తులు పోటు లెనిన్, తిరుమలరావు, రైతులు పాల్గొన్నారు.

## కార్మిక చట్టాలపై అవగాహన అవసరం

### - జిల్లా న్యాయ సేవాదికారసంస్థ కార్యదర్శి రాజేందర్




**కొత్తగూడెం లీగల్, మే 1 - ప్రభాతవార్త:**

కార్మికులు తన చెమట చుక్కలను చిందించి వారి శ్రమకు తగిన గుర్తింపు ఇస్తూ జరుపుకునే రోజే కార్మిక దినోత్సవం అని తెలిపారు. గురువారం కన్‌స్ట్రక్షన్ అండ్ బిల్డింగ్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మీటింగ్ హాల్, మార్కెట్ ఏరియా కొత్తగూడెంలో జరిగిన న్యాయ అవగాహన కార్యక్రమంలో న్యాయమూర్తి ముఖ్యఅతిథిగ పాల్గొన్నారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ అసంఘటిత రంగ కార్మికులకు కార్మిక చట్టాల పైన అవగాహన అవసరమని తెలిపారు. దేశం బాగుపడాలంటే కార్మికుల శ్రమే కీలకం అని అన్నారు. చిన్నారులను పనిలో పెట్టుకోవద్దని అన్నారు. ప్రతి కార్మికుడు ఇ శ్రమ్ కార్డు మరియు ప్రైవేట్ ఇన్సూరెన్స్ ను చేయించుకోవాలని అన్నారు. కార్మికుల మధ్య లింగ వివక్ష లేదని పని ప్రదేశాల్లో అందరికీ సమాన హక్కులు ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ మెండు రాజమల్లు, కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పి. నిరంజన్ రావు, బిల్డింగ్ వర్కర్స్ అధ్యక్షుడు గాజుల రామచందర్, గౌరవ అధ్యక్షులు గోవింద చారి, ప్రధాన కార్యదర్శి బండ్ల కృష్ణ, కోశాధికారి దేవినేని వెంకటేశ్వర్లు, సలహాదారు టీ.పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.




## మాజీ సర్పంచ్ మోహన్‌ను సన్మానించిన నేస్తం టీమ్



**కూసుమంచి, మే 1, (ప్రభాతవార్త) :**

కూసుమంచి మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు చెన్నా మోహన్ ను నేస్తం వెల్ఫేర్ సొసైటీ టీమ్ ఘనంగా సన్మానించింది. గురువారం తన పుట్టిన రోజును పురస్కరించుకుని కూసుమంచి గ్రామంలోని తన నివాసానికి వెళ్లిన నేస్తం టీమ్ సభ్యులు ఘనంగా సన్మానించారు. మోహన్ కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నేస్తం వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు చిలకల నాగార్జున మాట్లాడుతూ కూసుమంచి గ్రామపంచాయతీకి సర్పంచ్ గా పనిచేసిన సమయంలో అద్భుతంగా డెవలప్ చేసి ప్రజల మన్ననలను పొందారని అన్నారు. కూసుమంచి శివాలయం చైర్మన్ గా పని చేస్తూ శివాలయాభివృద్ధికి కృషి చేశారని తెలిపారు. నిత్యం ప్రజల గురించి ఆలోచించే తత్వం మోహన్ ది అని ఆయన ఇలాంటి మరిన్ని పుట్టినరోజు వేడుకలను చేసుకోవాలని, సుఖసంతోషాలతో అయూరారోగ్యాలతో జీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నేస్తం వెల్ఫేర్ సొసైటీ గౌరవ సభ్యులు పెండ్ర అంజయ్య, కరాటే శివ, గోపి మధు తదితరులు పాల్గొన్నారు.

## మండలవ్యాప్తంగా ఘనంగా మేడే వేడుకలు

**కూసుమంచి, మే 1 (ప్రభాతవార్త) :**



ప్రపంచ కార్మికులంతా ఏకంకావాలని, అప్పుడే కార్మికుల హక్కులు సాధించబడుతాయని మండల వామపక్ష సంఘాల నాయకులు స్పష్టం చేశారు. గురువారం మేడే పురస్కరించుకుని సీపీఎం, సీపీఐ, సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ, సీఐటీయూ, ఏఐటీయూసీ, ఐఎఫ్టీయూ తదితర సంఘాల ఆధ్వర్యంలో మండల కేంద్రంలో వేరువేరుగా ప్రదర్శనలు చేపట్టి ఆయా సంఘాల కార్మికుల ఆధ్వర్యంలో మండల నాయకులు ఎర్రజెండాలు ఎగురవేసి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులను కట్టుబానిసలుగా చూస్తున్న రోజులలో చికాగో నగరంలో పనిగంటలు తగ్గించాలని జరిగిన పోరాటంలో ఎంతో మంది కార్మికులు అసువులు బాసారని, వారందరి త్యాగ ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న ఎనిమిది గంటల పనిదినాలన్నారు. ఈ సందర్భంగా అమరవీరులకు నివాళులర్పించారు. వారి ఆశయసాధనకు ప్రతిఒక్కరూ కట్టుబడి ఉండాలని కోరారు. మేడే పురస్కరించుకుని మండలంలోని గైగొళ్లపల్లి, పాలేరు, నాయకన్ గూడెం, తదితర గ్రామాలలో వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో ఆయా గ్రామాలకు సంబంధించిన నాయకులు, యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లా క్రీడా రంగానికి నూతన శోభ

**-ఖమ్మం పటేల్ స్టేడియంలో సింథటిక్ ట్రాక్**

**-నేడు భూమి పూజ చేయనున్న మంత్రి తుమ్మల**

**-అంతర్జాతీయ ప్రమాణాలతో ట్రాక్ నిర్మాణం**

**-రూ. 8.50 కోట్లతో ట్రాక్ నిర్మాణానికి శ్రీకారం**

ఖమ్మం విద్యా విభాగం మే 1, ప్రభాత వార్త :





ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియం నూతన శోభను సంతరించుకోనుంది. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నాగేశ్వరరావు చేతుల మీదుగా శుక్రవారం సర్దార్ పటేల్ స్టేడియం వేదికగా అథ్లెటిక్ సింథటిక్ ట్రాక్ నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారు. రూ 8.50 కోట్ల వ్యయంతో క్రీడాకారుల యువత కోసం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక చొరవతో ఈ ట్రాక్ నిర్మాణానికి అడుగులు పడ్డాయి. అంతర్జాతీయ ప్రమాణాలతో ఈ ట్రాక్ నిర్మాణానికి కాంగ్రెస్ సర్కారు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియం జాతీయ అంతర్జాతీయ అథ్లెటిక్స్ కు వేదిక కానుంది.

**-మౌలిక సదుపాయాల లక్ష్యంగా మంత్రి తుమ్మల అడుగులు.**



ఖమ్మం జిల్లా క్రీడాకారులను ప్రోత్సహించేందుకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక కృషి చేస్తున్నారు. దీనిలో భాగంగా సర్దార్ పటేల్ స్టేడియం తో పాటు మిగతా స్టేడియాలలో అన్ని మౌలిక వసతులు కల్పనకు చర్యలకు పూనుకున్నారు. ప్రప్రదమంగా ఖమ్మం జిల్లా కేంద్రమైన ఖమ్మం నగరంలో సర్దార్ పటేల్ స్టేడియంలో అత్యాధునికంగులతో జాతీయ ప్రమాణాలతో ఈ సింథటిక్ ట్రాక్ నిర్మాణం చేస్తున్నారు. క్రీడాకారులకు అవసరమైన అన్ని సదుపాయాలను సమకూర్చేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు.

# వైద్యం వికటించి వివాహిత మహిళ మృతి

**-ఆస్పత్రి వద్ద బంధువులు ఆందోళన**

**-సత్తుపల్లిలో ఉద్రిక్తత పరిస్థితి**

**-ప్రైవేటు వైద్యశాలలో వరస మరణాలు**

**-సిండికేట్ అవుతున్న వైద్యులు**

**-ఆస్పత్రి వద్దకు చేరుకున్న పోలీసులు**

సత్తుపల్లి, మే1, ప్రభాతవార్త :

నమ్మి ఆసుపత్రులకు వస్తున్న రోగులకు వాళ్ల రోగాలు నయం అయ్యేది దేవుడెరుగు చివరకి నిండు ప్రాణాలు గాల్లో కలిసి పోతున్న సంఘటనలు ఇటీవల కాలంలో సత్తుపల్లి ప్రైవేటు హాస్పిటల్లో వరస సంఘటనలు జరుగుతున్నాయి. పట్టణంలోని స్ట్రీట్ రెస్టారెంట్ సమీపంలో ఎస్ వి సి ఆసుపత్రిలో కడుపునొప్పి తో చికిత్స కుచేరిన వివాహిత మహిళ ఆపరేషన్ పేరుతో మహిళ ప్రాణాలే గాలిలో కలిసిపోయిన సంఘటన గురువారం జరిగింది. వివాహిత మహిళ వైద్యం వికటించి మృతి చెందిందని ఆ ఆమె బంధువులు పెద్ద ఎత్తున ఆసుపత్రి వద్దకు చేరుకొని ఎస్ వి సి ఆసుపత్రి వద్ద ఆందోళనకు దిగారు. పరిస్థితి ఉద్రిక్తంగా ఉండటంతో ఆసుపత్రి వద్దకు ఎస్సై లు రఘు, కవిత,ల తోపాటు పోలీసులు వచ్చి ఉదయం నుంచి సాయంత్రం వరకు పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చేంత వరకు శ్రమించారు. వివరాల్లోకెళ్తే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం చింతలపూడి మండలం కోటపాడు గ్రామానికి చెందిన పామర్తి జోష్న (22) కడుపు నొప్పితో సత్తుపల్లిలోని ఆల్ఫా స్కానింగ్ సెంటర్ కి రావడంతో సెంటర్ నిర్వాహకులు పరీక్షించి కడుపులో రక్తస్రావం జరుగుతుందని ఎదురుగా ఉన్న ఎస్ వి సి హాస్పిటల్కు పంపించారు. జోష్నాను పరీక్షించిన వైద్యులు సరికొండ హర్షిత్ తక్షణమే ఆపరేషన్ చేయాలని దీనికి ఖర్చు 50 వేల రూపాయలు అవుతుందని చెప్పడంతో కుటుంబ సభ్యులు 40 వేల రూపాయలు కట్టడంతో బుధవారం రాత్రి డాక్టర్ హర్షిత్ ఆపరేషన్ చేయటం జరిగింది. జోష్న ఆపరేషన్ సమయంలో కేవలం నాలుగు శాతం రక్తం ఉండటం వల్లపరిస్థితి విషమించితెల్లవారి గురువారం ఆమె మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న మృతురాలి బంధువులు ఆస్పత్రి వద్దకు భారీగా చేరుకొని ఆందోళనకు దిగారు. డాక్టర్ చేతకాని వైద్యం వల్లే జోష్న మృతి చెందిందని తీవ్రస్థాయిలో డాక్టర్ పై బంధువులు విరుచుకుపడ్డారు. మృతురాలు చనిపోయి దాదాపు 12 గంటలు దాటినప్పటికీ మృతురాలి బాడీ డి కాంపోస్ గా తయారవడంతో ఓవైపు మృతురాలు బంధువులతో మరోవైపు సిండికేట్ గా ఉన్న డాక్టర్లతో బేరసారాలకు దిగారు. బంధువులు సైతం హాస్పిటల్లో పై దాడి చేయటానికి పరిస్థితులు తీవరూపంగా ఉండటంతో పోలీసులు వారితో సముదా యించి శాంతింప చేశారు. ఆపరేషన్ కి సమయంలో రక్తం నాలుగు శాతం ఉందని డాక్టర్



మృతురాలి ఫైల్‌ఫోటో

హర్షిత్ తెలిపారు. ప్రైవేటు వైద్యులు అనుమతులు లేకుండా ఇస్తాను సారంగా చేయకూడని ఆపరేషన్ లో కూడా చేసి విలువైన ప్రాణాలను గాల్లో కలుపుతున్నారని ఇటీవల కాలంలో ప్రైవేట్ వైద్యశాలల్లో పదిమంది వరకు వైద్యం వికటించి మృతి చెందిన సంఘటన లో ఉన్నాయి. సంఘటన జరిగినప్పుడల్లా వైద్యులు అందరూ సిండికేట్ గా తయారై మృతుల బంధువులతో బేరసారాలు జరిపి చేతులు దులుపుకుంటున్నారే తప్ప ఈ సంఘటనలో జరగటానికి కారణమైన పరిస్థితులను నివారించడంలో జిల్లా వైద్య అధికారులు సైతం విఫలమవుతున్నారని ప్రజల నుండి ఆ శాఖపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికైనా జిల్లా వైద్య శాఖ అధికారులు ప్రైవేటు వైద్య శాలలపై తనిఖీలు నిర్వహించి అనుమతులు లేని వైద్యశాలలను సీజ్ చేయాలని ప్రజలు కోరుతున్నారు.



ఆందోళన చేస్తున్న కుటుంబసభ్యులు

# హత్య కేసులో ఐదుగురికి జీవిత ఖైదు

**- తీర్పు వెల్లడించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్**

కొత్తగూడెం లీగల్, మే 1 – ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ ఐదుగురికి జీవిత ఖైదు విధిస్తూ గురువారం తీర్పు చెప్పారు. కేసు వివరాలు ఇలా... దుమ్ముగూడెం మండలం లచ్చగూడెం కు చెందిన కారం తులసి తన భర్త రామకృష్ణ అలియాస్ చిన్న రామకృష్ణ వ్యవసాయ కుటుంబం క్లస్టర్ రిసోర్స్ పర్సన్ అనే ప్రైవేట్ ఆర్గనైజేషన్ లో వాలంటరీగా పనిచేస్తున్నాడని వారి గ్రామ భూమి విషయంలో గ్రామ కులస్తులు సొంది ముద్ద రాజు కుటుంబానికి మరియు వారి కుటుంబానికి రెండు సంవత్సరాల నుండి తగాదాలు జరుగుచున్నవని ఇట్టి విషయంలో రెండు సార్లు గ్రామ పెద్దలు పంచాయతీ పెట్టి పరిష్కారం అనుకున్న గొడవలు ఆగలేదు. అని అట్టి భూమికి మమ్ముల్ని దుమ్ముగూడెం తాసిల్దార్ వెళ్ళవద్దని చెప్పగా ఆ భూమి గురించి పట్టించుకోవడం మానేసినామని అయినప్పటికీని ముదిరాజు అతని కొడుకు రవీలు తన భర్త ఎక్కడ కనిపించిన భూమి మీకు కావాలా! మీ అంతు చూస్తామని ఎప్పటికైనా మిమ్ముల్ని చంపుతామని చంపి తీరుతామంటూ భయపెట్టేవారని, మేము వారు కూడా మమ్ముల్ని ఏమి చేస్తారో అని భయపడుతూనే ఉన్నాము ఈ క్రమంలో 2020 ఫిబ్రవరి 10న తెల్లవారుజామున ఒంటిగంట ప్రాంతంలో తన భర్త తన కుమార్తెలతో కలిసి నిద్రపోతుండగా గుర్తు తెలియని వ్యక్తులు ముగ్గురు వచ్చి తన భర్త కాళ్ల చేతులు పట్టుకోగా మరో వ్యక్తి కత్తితో తన భర్తను గొంతు కోశాడని తనకు మేలుకొని అడ్డుకోబోగా తనను చంపడానికి ప్రయత్నం చేస్తూ కర్రతో తలపై కొట్టారని ఒక వ్యక్తి కత్తితో చేతి పైన గాయపరిచారని విడిపించుకుని ఇంటి బయటకు వచ్చి గట్టిగా అరవగా చుట్టుపక్కల వారు వచ్చేసరికి వారు ముగ్గురు చుట్టూ తన ఇంటి చుట్టూ ఉన్న ముగ్గురు కలిసి పారిపోయారని తన భర్తను వెంటనే భద్రాచలం గవర్నమెంట్ హాస్పిటల్కు తీసుకొని వెళుచుండగా మార్గమధ్యంలో చనిపోయాడని కచ్చితంగా సొంది ముదిరాజు అతని కొడుకు రవి లు మరియు ఇతరులు కలిసి హత్య చేశారని ఈ దారుణం వేరే వాళ్ళు చేసే అవకాశం లేదని ఫిర్యాదు చేయగా అప్పటి సర్కిల్ ఇన్స్పెక్టర్ నల్లగట్ల వెంకటేశ్వర్లు కేసు నమోదు చేసుకొని దర్యాప్తులో భాగంగా దుమ్ముగూడెం మండలం లచ్చగూడేనికి చెందిన సొందె రవి బాబు, సొందె ముద్ద రాజు, పెనుబల్లి భద్రయ్య, సొందె అర్జున్, పోడియం నాగేష్, పోడియం లచ్చు లచ్చయ్య,పోడియం భద్రయ్యలు చెర్ల మండలం గుంపెనగూడెం కు చెందిన పాయం సతీష్ లు గతంలో జరిగిన భూతగాదాలు దృష్టిలో పెట్టుకొని, సొంది రవిబాబు సొందె ముద్ద రాజులు కిరాయి రౌడీలను తీసుకొని వచ్చి వారికి అడ్వాన్సు ఇచ్చి వారి కుటుంబాన్ని చంపడానికి ప్రయత్నం చేశారని అప్పటి సర్కిల్ ఇన్స్పెక్టర్ నల్లగట్ల వెంకటేశ్వర్లు కోర్టులో చార్జీషీట్ దాఖలు చేశారు. కేసు నడుస్తున్న క్రమంలో పోడియం భద్రయ్య పెనుబల్లి భద్రయ్య చనిపోయారని వారి పై కేసు కొత్తవేశారు.కోర్టులో 14 మంది సాక్షుల విచారణ అనంతరము సొందె రవిబాబు, పోడియం నగేష్,పోడియం లచ్చు అలియాస్ లచ్చయ్య, సొందె ముద్దరాజు, పాయం సతీష్ ల పై నేరం రుజువు కాగా జీవిత ఖైదు మరియు నాలుగువేల రూపాయల జరిమానా అందరికీ విధిస్తూ తీర్పు చెప్పారు. సొందె అర్జున్ పై నేరము రుజువు కాలేదని కోర్టు భావించి నిర్దోషిగా విడుదల చేశారు. ప్రొసిక్యూషన్ ను పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి.వి.డి. లక్ష్మీ వాదించగా, నోడల్ ఆఫీసర్ జి.ప్రవీణ్,లైజాన్ ఆఫీసర్ ఎన్.వీరబాబు (కోర్టు డ్యూటీ ఆఫీసర్) పిసి ఏ.తిరుపతి లు సహకరించారు

# వేసవి క్రీడా శిబిరాలను సద్వినియోగం చేసుకోండి

**- ప్రారంభించిన కలెక్టర్, ఎమ్మెల్యే**

కొత్తగూడెం టౌన్, మే 1 – ప్రభాతవార్త:

వేసవి క్రీడా శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. గురువారం కొత్తగూడెం ప్రగతి మైదానంలో వేసవి శిక్షణా తరగతులు 2025 వివిధ క్రీడా తరగతులను వారు ప్రారంభించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. ఎవరో





అధికారులు, ఎవరో కోచ్‌లు ముందుకొచ్చి క్యాంపులు ఏర్పాటు చేయడంతో నేను కూడా క్యాంపులకు వచ్చాను. ఎలాంటి మెడల్స్ గెలుచుకోలేదు. నాకు కన్సోలేషన్ బహుమతులు మాత్రమే వచ్చాయి. స్పోర్ట్స్ లో ఉండాలని పేరెంట్స్ ప్రోత్సహించడంతో కాలేజీకి వచ్చినప్పుడు అథ్లెటిక్స్ లో పాల్గొన్నాను. తల్లిదండ్రులు మీ పిల్లలను ప్రోత్సహించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. క్రీడల పట్ల ఆసక్తి కలగాలి. మన జిల్లాలో టాలెంట్ ఎక్కువగానే ఉంది. అందుకు తగిన సౌకర్యాలు కూడా వస్తున్నాయి. పిల్లల్లో కాన్ఫిడెన్స్ పెంచండి. అవసరమైన పరికరాలను కూడా తెప్పిస్తామన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... క్రీడా కారులు చిన్న తనం నుంచే తమకు ఇష్టమైన క్రీడలను ఎంచుకొని రాణించాలని సూచించారు. తల్లిదండ్రులు, సంరక్షుల ప్రోత్సాహంతో క్రీడల్లో రాణించాలని చెప్పారు. ఈ ఏడాది 35 అంశాల్లో క్రీడలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు, టీపీసీసీ మెంబర్ నాగ సీతారాములు, సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా, జిల్లా అధికారి పరంధామరెడ్డి, మున్సిపల్ కమిషనర్ సుజాత తదితరులు పాల్గొన్నారు.

